జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 09, అక్టోబర్ 2024

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,03,132

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మూర్తి సుబ్రమణ్యం

సంపాదక సారథ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)

సారథ్యంలో



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 09, అక్టోబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## హర్యానా హరికేన్ మళ్లీ బీజేపీనే

- హర్యానాలో బీజేపీ హ్యా'ట్రిక్'
- కాంగ్రెస్ కూటమి ఖాతాలో జమ్ము కాశ్మీర్
- జమ్ములో బీజేపీ హవా
- హర్యానాలో ఫలించని ఎగ్జిట్‌పోల్స్ జోస్యం
- కాంగ్రెస్ కూటమి ఖాతాలో మరో రాష్ట్రం
- ఎన్నికల ఫలితాల్లో చెరో రాష్ట్రం పంచుకున్న రెండు కూటములు



(మహానాడు ప్రధాన ప్రతినిధి)

హర్యానా, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్‌డీఏ, ఇండి కూటమి చెరో రాష్ట్రంలో విజయం సాధించాయి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జరిగిన జమ్ము కాశ్మీర్‌లో జరిగిన ఎన్నికలు, బీజేపీకి నిరాశ కలిగించాయి. అయితే జమ్ము కాశ్మీర్‌లో బీజేపీ అతిపెద్ద రెండవ పార్టీగా అవతరించింది. ప్రధానంగా జమ్ము

మిగతా.. 2లో



# 'కమలం'లో గుంటూరు కొరం



- ఎమ్మెల్సీ కోటాలో ఏదీ వాటా?
- రాజధానిలో బీజేపీ భాగస్వామ్యం ఏదీ?
- హైదరాబాద్, ఢిల్లీ మాదిరి వ్యూహమేదీ?
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటివ్వరా?
- సీటు కావాలని నాయకత్వం టీడీపీని అడగరేం?
- అమరావతిలో బీజేపీ అవసరం లేదా?
- కేంద్రపథకాల శిలాఫలకాలపై బీజేపీ ప్రతినిధులకు చోటు అవసరం లేదా?
- నాయకత్వానికి అమరావతి ప్రాధాన్యం పట్టదా?
- గుంటూరు నుంచి నెల్లూరు వరకూ పార్టీకి ప్రాతినిధ్యం ఏదీ?
- 'కమలం' కార్యకర్తల కన్నెర్ర

(మార్తి సుబ్రహ్మణ్యం)

పొత్తు ధర్మం పాటించే క్రమంలో టీడీపీపై ఒత్తిడి తెచ్చి పార్టీ నేతలకు భాగస్వామ్యం కల్పించడంలో.. పార్టీ నాయకత్వం విఫలమవుతోందన్న విమర్శ బీజేపీ శ్రేణుల్లో వినిపిస్తోంది. ఇటీవల జరిగిన రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒకటి మిత్రపక్షమైన జనసేనకు ఇచ్చిన టీడీపీ నాయకత్వం.. త్వరలో జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమకు ఎందుకు కేటాయించదని, రాజధాని అయిన ఉమ్మడి గుంటూరు జిల్లా బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో తమ పార్టీ నాయకత్వ వైఫల్యంపై, గుంటూరు-కృష్ణా జిల్లా కమలం కార్యకర్తలు కారాలు మిరియాలు నూరుతున్నారు.

త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో.. గుంటూరు-కృష్ణా జిల్లా స్థానాన్ని తమకు కేటాయించాలని పట్టుపట్టడంలో, రాష్ట్ర నాయకత్వం విఫలమవుతోందన్న విమర్శలు వెల్లుతున్నాయి. అమరావతి రాజధానిగా ఉన్న ప్రాంతంలో పార్టీ భాగస్వామ్యం అవసరం లేదా? రానున్న ఐదేళ్ల కాలంలో కేంద్ర నిధులతో అమరావతిలో ప్రారంభమయ్యే అనేక ప్రాజెక్టుల శిలాఫలకాలపై, బీజేపీ ప్రజాప్రతినిధుల పేర్లు ఉండటం రాష్ట్ర నాయకత్వానికి ఇష్టం లేదా? రాజధాని జిల్లాలో పార్టీ బలంగా ఉండాలని కోరుకోవటం లేదా? అంటూ గుంటూరు-కృష్ణా జిల్లాల బీజేపీ శ్రేణులు రాష్ట్ర నాయకత్వంపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. దీనికి సంబంధించి ఈ రెండు జిల్లాల నియోజకవర్గాల బీజేపీ నేతలు.. రాష్ట్ర స్థాయి నేతలపై సంధిస్తున్న ప్రశ్నలకు జవాబు లేకుండా పోయింది. మీ అభిప్రాయాలను రాష్ట్ర అధ్యక్షురాలి దృష్టికి తీసుకువెళతామని చెప్పి తప్పించుకుంటున్న పరిస్థితి.

> "త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో.. గుంటూరు-కృష్ణా జిల్లా స్థానాన్ని తమకు కేటాయించాలని పట్టుపట్టడంలో, రాష్ట్ర నాయకత్వం విఫలమవుతోందన్న విమర్శలు వెల్లుతున్నాయి. అమరావతి రాజధానిగా ఉన్న ప్రాంతంలో పార్టీ భాగస్వామ్యం అవసరం లేదా? రానున్న ఐదేళ్ల కాలంలో కేంద్ర నిధులతో అమరావతిలో ప్రారంభమయ్యే అనేక ప్రాజెక్టుల శిలాఫలకాలపై, బీజేపీ ప్రజాప్రతినిధుల పేర్లు ఉండటం రాష్ట్ర నాయకత్వానికి ఇష్టం లేదా? రాజధాని జిల్లాలో పార్టీ బలంగా ఉండాలని కోరుకోవటం లేదా? అంటూ గుంటూరు-కృష్ణా జిల్లాల బీజేపీ శ్రేణులు రాష్ట్ర నాయకత్వంపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు."

గత ఎన్నికల్లో గుంటూరు-కృష్ణా జిల్లాల నుంచి సుజనా చౌదరి, కామినేని శ్రీనివాసరావు మినహా బీజేపీకి పెద్దగా ప్రాధాన్యం లేదు. ఎన్నికల్లో గుంటూరు జిల్లాకు అసలు ఒక్క సీటు కూడా కేటాయించలేదు. అమరావతి రాజధానిగా ఉన్న ప్రాంతమంతా దాదాపు గుంటూరు జిల్లా పరిధిలోకే వస్తుంది. అలాంటి ఇప్పటి విభజిత గుంటూరు జిల్లా, అప్పటి ఉమ్మడి జిల్లా అయిన గుంటూరు జిల్లాలో బీజేపీ ప్రాతినిధ్యం సున్నా. అమరావతి రాజధానిగా ఉండాలని గుంటూరు జిల్లా బీజేపీ పోరాడినప్పటికీ, ఎన్నికల సమయంలో వచ్చిన అవకాశాలు సున్నా.


ఉమ్మడి గుంటూరు జిల్లాలో మిత్రపక్షంగా ఉన్న బీజేపీకి పొత్తులో భాగంగా ఒక్క సీటు కూడా కేటాయించలేదు. కృష్ణా జిల్లాలో ఇచ్చిన రెండు స్థానాల్లో విజయం సాధించింది. ఇక ఉమ్మడి గుంటూరు-ప్రకాశం-నెల్లూరు జిల్లాల్లో ఒక్క సీటులో కూడా పోటీ చేసే అవకాశం దక్కలేదు. నిజానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒకప్పుడు, గుంటూరు జిల్లా సీనియర్ నేత జూపూడి యజ్ఞనారాయణ విజయం సాధించిన సందర్భం లేకపోలేదు. నిజానికి బీజేపీ ఎమ్మెల్యే ఎన్నికల్లో విజయం సాధించనప్పటికీ, తొలి నుంచీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం గెలుస్తూ వస్తోంది. రామారావు, పివి చలపతిరావు, జూపూడి యజ్ఞనారాయణ, మొన్నటి పివి మాధవ్ వరకూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచినవారేనని గుర్తు చేస్తున్నారు. అంటే మేధావులు-విద్యావంతుల్లో బీజేపీకి ఆదరణ ఉన్నప్పటికీ, దానిని రాష్ట్ర నాయకత్వాలు సమర్ధవంతంగా వినియోగించుకోవడంలో విఫలమయ్యాయని పార్టీ సీనియర్లు విశ్లేషిస్తున్నారు.

ఇటీవల రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగిన నేపథ్యంలో, ఒకటి మిత్రపక్షమైన జనసేనకు కేటాయించగా, మరో స్థానం టీడీపీ తీసుకుంది. దానిపై బీజేపీలో ఎలాంటి అభ్యంతరాలు కనిపించలేదు. అయితే గుంటూరు-కృష్ణా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాన్ని కూడా టీడీపీకి కేటాయించడంపై, రెండు జిల్లాల బీజేపీ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర నాయకత్వం చొరవ చూపి, ఆ స్థానం తమకు కావాలని పట్టుపట్టకపోవడం వల్లనే, ఆ స్థానం

మిగతా.. 2లో

## డిసెంబర్‌లో విశాఖ రైల్వే జోన్‌కు శంకుస్థాపన

- విజయవాడ నుంచి అమరావతి లైన్
- విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కేంద్రాన్ని కోరాం
- పోలవరం డయాఫ్రం వాల్ పనులు త్వరలోనే ప్రారంభం
- స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌పై ప్రధానికి వివరించా
- రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరాం
- ఢిల్లీలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులను కలిసిన అనంతరం మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు



ఢిల్లీ,మహానాడు:

విశాఖ రైల్వే జోన్‌కు గత ప్రభుత్వం భూమి ఇవ్వకుండా కాలయాపన చేసింది. కూటమి ప్రభుత్వం రాగానే రైల్వే జోన్ కు భూమిని కేటాయించాం. డిసెంబర్ లో విశాఖ రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేస్తాం. విశాఖ రైల్వే జోన్‌లోనే వాల్తేరు రైల్వే డివిజన్ ఉంటుంది. జఠిలమైన సమస్యను పరిష్కరించాం.

హౌరా నుండి చెన్నై నేషనల్ హైవే రెండు లేన్లను 4 లైన్లుగా మార్చుతున్నారు. దీంతో గూడ్స్, రైళ్ల రాకపోకలు పెరుగుతాయి. శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకు ప్రతి పట్టణం అనుసంధానం అవుతుంది. తద్వారా ఏకకాలంలో ఎకనమిక్, పోర్టు డెవలెప్మెంట్ తో పాటు పెరగనున్న ఉపాధి అవకాశాలు విజయవాడ నుంచి అమరావతి లైన్‌కు కేంద్రం అంగీకరించింది. మచిలీపట్నం నుంచి రేపల్లె రైల్వే లైనుకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. బుల్లెట్ ట్రైన్ ద్వారా

మిగతా.. 3లో




## తిరుపతిలో 'బీఈఈ' లైఫ్ మిషన్ అమలు

- ప్రసిద్ధ పుణ్య క్షేత్రం టీటీడీలో పర్యావరణ పరిరక్షణ పద్ధతులు
- గ్లోబల్ మోడల్‌గా మార్చాలనుకుంటున్న బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ
- ఇంధన సామర్థ్య చర్యలతో విద్యుత్ వినియోగం తగ్గించే చర్యలు
- హైదరాబాద్‌లో పర్యావరణ నిర్వహణపై అంతర్జాతీయ సదస్సులో వెల్లడి

విజయవాడ,మహానాడు:

భారత ప్రభుత్వం చేపట్టిన మిషన్ లైఫ్ (లైఫ్‌స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్)లో భాగంగా విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ) సుస్థిర జీవనం, దక్షిణ భారతదేశం అంతటా ఇంధన సంరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించే ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తోంది.

అందులో భాగంగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతినిలోనూ మిషన్ లైఫ్ కార్యక్రమాలను అమలు చేయాలని బీఈఈ భావిస్తోంది. హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూకే సహకారంతో ఇండియన్ సొసైటీ ఆఫ్ జియోమాటిక్స్ అక్టోబరు

మిగతా.. 3లో



02 రేవంత్ రెడ్డిపై డీఎస్పీకి జోగు రామన్న ఫిర్యాదు




03 దసరా పండుగలోపే పెండింగ్ బిల్లులు క్లియర్



02 ఈ నెల 14 నుండి 'పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు'




08 వరద సాయంపై జగన్ ముఠా అబద్ధపు ప్రచారాలు!



04 సునీల్‌పై వేటు తప్పదా?



## ఎఫ్ఎస్ఎస్ఎఐతో ఏపీ రూ.88 కోట్ల ఎంఓయూ

- మంత్రి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో ఒప్పంద పత్రాలపై సంతకాలు
- 22 జిల్లాల్లో మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబుల ఏర్పాటు
- తిరుమల, కర్నూలులో రూ.40 కోట్లతో సమగ్ర ఆహార పరీక్షల ప్రయోగశాలలు
- ఏపీలో ఆహార భద్రతా ప్రమాణాల చట్టం అమలుకు పటిష్టమైన చర్యలు
- మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి,మహానాడు:

రాష్ట్రంలో ఆహార భద్రతా ప్రమాణాల్ని మరింత పెంపొందించడానికి భారత ఆహార భద్రతా ప్రమాణాల సంస్థతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.88.41 కోట్లతో మంగళవారంనాడు న్యూఢిల్లీలో ఒప్పందాన్ని కుదుర్చుకుంది. వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో ఎఫ్ఎస్ఎస్ఎఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్

మిగతా.. 2లో

## హర్యానా ప్రజలకు సెల్యూట్

- జమ్మూ కశ్మీర్‌లో బీజేపీ సాధించిన ఫలితాలపై గర్విస్తున్నా
- ప్రధాని నరేంద్ర మోదీ హర్షం

ఢిల్లీ,మహానాడు:

హర్యానా ప్రజలు హృదయపూర్వకంగా తమను ఆశీర్వదించారని ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. బీజేపీకి మరోసారి స్పష్టమైన మెజారిటీ ఇచ్చిన హర్యానా ప్రజలకు, సెల్యూట్ చేస్తున్నానని తెలిపారు. హర్యానా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు.

మిగతా.. 2లో





## ఎస్సీ వర్గీకరణ అమలుకు ఏకవ్యక్తి న్యాయ కమిషన్

- కమిషన్ నియామకంలో అడ్వకేట్ జనరల్ సూచనలు పరిగణనలోకి తీసుకోవాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సు
- యుద్ధప్రాతిపదికన బీసీ సామాజిక ఆర్థిక కుల గణన,బి.సి ఓటర్ల గణనకు తీర్మానం
- పంజాబ్,తమిళనాడులలో అధ్యయనం చేసిన అధికారుల బృందం
- నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం భేటీ

హైదరాబాద్,మహానాడు:

ఎస్సీ వర్గీకరణ అమలుకై ఏక వ్యక్తి కమిషన్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. కమిషన్ నియామకంలో అడ్వకేట్ జనరల్ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని ఉపసంఘం తీర్మానించింది.

ఏకవ్యక్తి కమిషన్ చట్టపరంగా పటిష్టంగా ఉండడంతో పాటు కమిషన్ సిఫారసులను అమలు లోకి తీసుకొస్తే, న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా ఉండేలా నియామకం జరిగేలా చూడాలని ఉపసంఘం ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది.

సుప్రీంకోర్టు తీర్పు మేరకు తెలంగాణా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుకై, రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 09, అక్టోబర్ 2024 ||

# సీఎం ఒమర్ అబ్దుల్లానే

- జమ్మూకశ్మీర్ తదుపరి ముఖ్యమంత్రి పేరును ప్రకటించిన ఫరూక్ అబ్దుల్లా
- జమ్మూకశ్మీర్‌లో ఇండియా కూటమి ఘన విజయం

**జమ్మూకశ్మీర్,మహానాడు:**

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి ఘన విజయం దిశగా దూసుకెళు తోంది. ఇప్పటి వరకున్న ట్రెండ్స్ ప్రకారం మొత్తం 90 స్థానాల్లో 51 చోట్ల ఎన్సీ-కాంగ్రెస్ కూటమి ఆధిక్యంలో ఉంది. బీజేపీ 28 చోట్ల లీడ్ లో ఉంది. పీడీపీ 2 స్థానాల్లో, ఇతరులు 9 చోట్ల లీడ్‌లో ఉన్నారు. జమ్మూకశ్మీర్ లో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడనుంది.



ఈ నేపథ్యంలో, జమ్మూకశ్మీర్ కు కాబోయే ముఖ్యమంత్రి పేరును నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూఖ్ అబ్దుల్లా ప్రకటించారు. తదుపరి ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అని ఆయన చెప్పారు. ప్రజలు గొప్ప తీర్పును వెలువరించారని ఆయన కొనియాడారు.

మరోవైపు, ఫరూఖ్ అబ్దుల్లా కుమారుడైన ఒమర్ అబ్దుల్లా ఇదివరకే జమ్మూకశ్మీర్ సీఎంగా పని చేశారు. ఇండియా కూటమి అధికారాన్ని చేపట్టబోతున్న నేపథ్యంలో, అబ్దుల్లా నివాసం వద్ద సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి.

## ఎస్సీ వర్గీకరణ అమలుకు ఏకవ్యక్తి న్యాయ కమిషన్

మొదటి పేజీ తరువాయి..

మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనరసింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, లోకసభ సభ్యులు మల్లు రవి ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించిన విషయం విదితమే. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్య క్షతన మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణా సచివాలయంలో నాలుగోసారి మంత్రివర్గ ఉప సంఘం సమావేశం అయ్యింది.

మంత్రులు దామోదర రాజనరసింహా, దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ ,సితక్క లతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ,అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, బి.సి కమిషన్ చైర్మన్ నిరం జన్, లా సెక్రటరీ తిరుపతి తదితరులు ఈ సమా వేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..

ఎస్సీ వర్గీకరణ విషయంలో ఇప్పటికే అధికారుల బృందం తమిళనాడు, పంజాబ్ రాష్ట్రాలలో పర్యటించి అధ్యయనం చేసిందన్నారు.

2011 జనాభా లెక్కల ప్రాతిపదికన ఉపకులాల వర్గీకరణ ఉంటుందని, అందుకు సంబంధించిన పూర్తి సమాచారం ఉద్యోగ నియామకాలతో సహా నివేదికను రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఎస్సీ వర్గీకరణ పై ప్రజాభిప్రాయ సేకరణకు గాను, మంత్రివర్గ ఉప సంఘం జిల్లాల వారీగా పర్యటించనున్నట్లు ఆయన వెల్లడించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అధ్యయనాన్ని టైంబౌండ్ ప్రోగ్రాం పెట్టుకుని పూర్తి చేయాలన్నారు.

## రేవంత్ రెడ్డిపై డీఎస్పీకి జోగు రామన్న ఫిర్యాదు

**ఆదిలాబాద్,మహానాడు:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జోగు రామన్న ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. రూ.2 లక్షల రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతూ, రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో గెలిచి రాజ్యాంగ పరమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రి, రుణమాఫీ విషయంలో అబద్ధాలు చెబుతున్నారని, ఆయన వ్యాఖ్యలతో రైతులు ఆందోళనకు గురవుతున్నార ని, ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. బ్యాంకులకు వెళ్లి రూ.2 లక్షల రుణం తీసుకోవాలని తాము అధికారంలోకి రాగానే.. డిసెంబర్ 9న మాఫీ చేస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పారని, కానీ ఆ తర్వాత మాట మార్చారని పేర్కొన్నారు.



వివిధ ప్రాంతాల్లో పర్యటించి దేవుళ్లపై ఒట్టు పెట్టి.. ఆగస్ట్ 15 లోపు రుణమాఫీ చేస్తామని చెప్పారని, ఇప్పటి వరకు అందరికీ మాఫీ కాలేదన్నారు. తొలుత రూ.49 వేల కోట్లు అన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఆ తర్వాత రూ.40 వేల కోట్లు అని చెప్పారని, మరోసారి రూ.31 వేల కోట్లు అని చెప్పారని, కానీ బడ్జెట్‌లో పెట్టింది మాత్రం రూ.26 వేల కోట్లు మాత్రమే అన్నారు. ఆగస్ట్ 15 నాటికి కేవలం రూ.18 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారని జోగు రామన్న ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## హర్యానా హరికేన్ మళ్లీ బీజేపీనే

మొదటి పేజీ తరువాయి..

ప్రాంతంలో బీజేపీ తిరుగులేని పట్టు సాధించింది. అక్కడ 43 స్థానాల్లో బీజేపీ 29 స్థానాలు సాధించగా, కాంగ్రెస్ కేవలం ఒక్క స్థానానికే పరిమితయింది. ఇక కాశ్మీర్ ప్రాంతంలో మాత్రం ఇండి కూటమి పైచేయి సాధించడంతో ఆ రాష్ట్రాన్ని ఇండి కూటమి చేజిక్కించుకోగలిగింది.

హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించగా, జమ్మూ కాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్- కాంగ్రెస్ కూటమి గెలుపొందింది. బీజేపీ వరుసగా మూడోసారి హర్యానా పీఠం చేజిక్కించుకుంది. మొత్తం 90 స్థానాలకు గాను బీజేపీ 48 స్థానాల్లో గెలుపొందింది. హర్యానాలో ప్రభుత్వ ఏర్పాటు చేసేందుకు మ్యాజిక్ ఫిగర్ 46 కాగా,బీజేపీకి స్పష్టమైన ఆధిక్యం లభించింది. 37 స్థానాలకు మాత్రమే పరిమితమైన కాంగ్రెస్ మరోసారి విపక్ష హోదాతో సరిపెట్టుకుంది.

ఐఎన్ఎల్ డీ 2, ఇతరులు 3 స్థానాలు దక్కించుకున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయింది. జమ్మూ కాశ్మీర్ లో నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమి 48 చోట్ల విజయం సాధించింది. ఇందులో నేషనల్ కాన్ఫరెన్స్ 42, కాంగ్రెస్ 6 స్థానాల్లో గెలిచాయి. అయితే బీజేపీ సొంతంగా 29 స్థానాల్లో విజయం సాధించింది. పీడీపీ 3, జేపీసీ 1, సీపీఐ (ఎం) 1, ఆప్ 1, ఇతరులు 7 స్థానాలు దక్కించుకున్నారు. కాశ్మీర్ సీఎంగా ఒమర్ అబ్దుల్లా పేరు ఖరారయింది.

## హర్యానా ప్రజలకు సెల్యూట్

మొదటి పేజీ తరువాయి..

ఇది సుపరిపాలన, అభివృద్ధి రాజకీయాలకు దక్కిన విజయం. హర్యానా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు బీజేపీ ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని హామీ ఇస్తున్నా. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలందరికీ హృదయ పూర్వక శుభాభినందనలు తెలియజేస్తున్నానని ట్వీట్‌లో మోదీ పేర్కొన్నారు.

ఈ ఘనవిజయం కోసం బీజేపీ శ్రేణులు అవిశ్రాంతంగా పనిచేశాయని కొనియాడారు. ప్రజలకు మంచి పాలన అందించడమే కాకుండా, అభివృద్ధి అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లారని ప్రశంసించారు. జమ్మూ కశ్మీర్‌లో బీజేపీ సాధించిన ఫలితాల పట్ల గర్విస్తున్నానని ట్వీట్ లో వెల్లడించారు. "బీజేపీకి ఓటు వేయడంపై ద్వారా మాపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. జమ్మూ కశ్మీర్ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతూనే ఉంటామని మాటిస్తున్నాను. ఈ సందర్భంగా తీవ్రంగా శ్రమించిన మా కార్యకర్తలను అభినందిస్తున్నాను.

జమ్మూ కశ్మీర్ లో జరిగిన ఈ ఎన్నికలు చాలా ప్రత్యేకమైనవి. ఆర్టికల్ 370, 35(ఏ) తొలగింపు తర్వాత జరిగిన మొదటి ఎన్నికలు ఇవి. ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉందని చాటుతూ ప్రజలు భారీగా పోలింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమ్మూ కశ్మీర్ లోని ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నాను" అంటూ మోదీ ట్వీట్ లో పేర్కొన్నారు.



ఒంగోలులో జరిగిన ఎన్డీఏ సమన్వయ సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే జనార్ధన్. ఈ సమావేశానికి టీడీపీ క్లస్టర్,డివిజన్, గ్రామ, పట్టణ అధ్యక్షులు పాల్గొన్నారు.

## 'కమలం'లో గుంటూరు కారం

మొదటి పేజీ తరువాయి..

నుంచి టీడీపీ పోటీ చేస్తోందని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటు తప్పనిసరిగా తమకు కావాలని పట్టుబడితే, చంద్రబాబునాయుడు ఎందుకివ్వరని బీజేపీ నేతలు లాపాయింట్లు తీస్తున్నారు.

గత ఎన్నికల్లో కృష్ణా నుంచి శ్రీకాకుళం జిల్లా వరకూ అన్ని జిల్లాలకు బీజేపీ ప్రాతినిధ్యం పెరగగా, ఒక్క రాజధాని జిల్లా అయిన గుంటూరులోనే పార్టీకి ప్రాతినిధ్యం లేకుండా పోయిందని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'నిజానికి గుంటూరు-కృష్ణా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం మాకు కావాలని మా పార్టీ నాయకత్వం సీఎం గారి దగ్గర పట్టుబడితే ఆయన కచ్చితంగా ఇచ్చేవారు. ఎందుకంటే ఇటీవల ఒక ఎమ్మెల్సీ జనసేన కోటా కింద హరిప్రసాద్‌కు ఇచ్చారు కాబట్టి. అసలు వేమా నాయకత్వం ఏమీ అడగకపోతే చంద్రబాబు మాకు సీటు ఎలా ఇస్తారు? మేం టీడీపీని ఎలా తప్పుపట్టగలం?

రాజధాని జిల్లాలో పార్టీ ప్రాతినిధ్యం ఉండాలని నాయకత్వం కోరుకుంటున్నట్లు లేదు.

రేపు వేల కోట్ల రూపాయలతో అమరావతిలో ప్రాజెక్టులు వస్తున్నాయి. ఆ శిలాఫలకాలపై పార్టీ ప్రతినిధుల పేర్లు ఉండాలని భావిస్తే, నాయకత్వం గుంటూరు-కృష్ణా జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మా పార్టీగా ఉండాలని చంద్రబాబు దగ్గర గట్టిగా పట్టు పట్టేది. అలా ఒత్తిడి చేయలేదంటే నాయకత్వానికి, గుంటూరు-కృష్ణా జిల్లా గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా ఉండటం ఇష్టం లేదని తెలిపోతుంద'ని పార్టీ నాయకులు వ్యాఖ్యానించారు.

ఉమ్మడి రాజధాని ఉన్నప్పుడు కూడా బీజేపీ, రాజధాని నగరమైన హైదరాబాద్‌పైనే దృష్టి సారించిన విషయాన్ని గుంటూరు జిల్లా నేతలు గుర్తు చేస్తున్నారు.

అందువల్లనే ఇప్పుడు హైద రాబాద్ సిటీలో, బీజేపీ బలమైన పార్టీగా ఆవిర్భవించిందని చెబుతున్నారు. టీడీపీతో కలిసి పోటీ చేసినప్పుడు, కేవలం గ్రేటర్ హైదరాబాద్‌లోనే ఐదుగురు ఎమ్మెల్యేలు గెలుచుకున్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు.

బీజేపీ 300 పైచిలుకు స్థానాలు గెలిచినప్పటికీ.. దేశ రాజధాని ఢిల్లీలో ప్రాతినిధ్యం లేకపోవడంపై ప్రధాని మోదీ తరచూ అసంతృప్తి వ్యక్తం చేసే వారన్న విషయాన్ని సీనియర్లు గుర్తు చేస్తున్నారు. ఏ రాష్ట్రంలోనయినా దాని రాజధానిలో బలపడటమే బీజేపీ లక్ష్యమని స్పష్టంగా తెలిసినప్పటికీ, తమ నాయకత్వ అసమర్థత వల్లే గుంటూరు జిల్లాకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రావడం లేదని పెదవి విరుస్తున్నారు.

నిజానికి గత ఎన్నికల్లో.. కృష్ణా, గోదావరి, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల నుంచి బీజేపీకి చట్టసభల్లో ప్రాతినిధ్యం ఏర్పడింది. కానీ గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లా నుంచి ప్రాతినిధ్యం లేదు.

తాజా నామినేటెడ్ పంపకాల్లో భాగంగా ప్రకాశం జిల్లాకు చెందిన, లంకా దినకర్‌కు కార్పొరేషన్ చైర్మన్ అవకాశం వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు కృష్ణా-గుంటూరు జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం బీజేపీకి వచ్చేలా, రాష్ట్ర నాయకత్వం టీడీపీపై ఒత్తిడి తీసుకురావాలన్న డిమాండ్ బీజేపీ అమరావతి రాజధాని జిల్లా నేతల నుంచి వినిపిస్తోంది.

టీడీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేరు వినిపిస్తున్నప్పటికీ, ఇప్పటివరకూ అధికారికంగా ప్రకటించనందున, నాయకత్వం తన పలుకుబడి వినియోగించాలని పార్టీ సీనియర్లు డిమాండ్ చేస్తున్నారు.

## ఎఫ్ఎస్ఎస్ఎఐతో ఏపీ రూ.88 కోట్ల ఎంఓయూ

మొదటి పేజీ తరువాయి..

ఆఫీసర్ జి.కమలవర్ధన రావు, ఏపీ ఫుడ్ సేఫ్టీ కమీషనర్ సి.హరికిరణ్, ఎఫ్ఎస్ఎస్ఎఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇనోషి శర్మ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో రాష్ట్రంలో ఆహార భద్రత ప్రమాణాల్ని బలోపేతం చేసేందుకు ఎఫ్ఎస్ఎస్ఎఐ ముందుకొచ్చింది. ఇందుకోసం పూర్తి సహకారాన్ని అందిస్తామని ఎఫ్ఎస్ఎస్ఎఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి.కమలవర్ధనరావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ప్రధానంగా ఏపీలో ఆహార పరీక్షల ప్రయోగశాలలు ఏర్పాటు చేసేందుకు ఎఫ్ఎస్ఎస్ఎఐ సుముఖత వ్యక్తం చేసింది. రూ. 20 కోట్లతో తిరుమలలోనూ, మరో రూ.20 కోట్లతో కర్నూలులోనూ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ ల్యాబ్‌లను నెలకొల్పేందుకు ఒప్పందం కుదిరింది. అలాగే ఏలూరు, ఒంగోలులలో ప్రాథమిక ఆహార పరీక్షల ప్రయోగశాలల్నిఒక్కొక్కటి రూ. 7.5 కోట్లతో మొత్తం రూ.13 కోట్లతో నెలకొల్పనున్నారు.

రాష్ట్రంలో ఆహార శాంపిళ్ల సేకరణ, విశ్లేషణ కోసం రూ.12 కోట్లు, ఆహార భద్రతా ప్రమాణాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు రూ.11 కోట్లు కేటాయించేందుకు ఒప్పందం కుదిరింది. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న 4 మొబైల్ ఫుడ్ టెస్టింగ్



ల్యాబరెటరీలతో పాటు అదనంగా మరో 22 ల్యాబరెటరీలను టర్న్ కీవిధానంలో వినియోగించేందుకు రూ.15 కోట్లు కేటాయించేందుకు సూత్రప్రాయంగా అంగీకారం కుదిరింది.

ఆంధ్రప్రదేశ్‌లో ఆహార భద్రతా ప్రమాణాల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తామని మంత్రి సత్యకుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అవసరమైన మానవ వనరుల్ని, మౌలిక సదుపాయాల్ని కల్పిస్తామని, తాజాగా కుదుర్చుకున్న ఒప్పందం ఇందుకు దోహదం చేస్తుందన్నారు.

ఫుడ్ సేఫ్టీ ఇండెక్స్ లో దేశంలోనే ఏపీ సముచిత స్థానం పొందేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆహార భద్రతా అధికారులతో తరచూ సమీక్షలు నిర్వహించి భవిష్యత్తు ప్రణాళికల్ని సిద్ధం చేస్తామన్నారు. ప్రతి జిల్లాకొక ఆహార పరీక్ష ప్రయోగశాల కావాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరగా అందుకు రూ.15 కోట్లు కేటాయిస్తామని ఎఫ్ఎస్ఎస్ ఎఐ సిఇఓ కమలవర్ధనరావు అంగీకరించారు.

రూ.140 కోట్లతో రాష్ట్రంలో ఆహార భద్రతా ప్రమాణాల్ని మెరుగుపర్చడం ద్వారా గణనీయమైన అభివృద్ధిని సాధించామని ఫుడ్ సేఫ్టీ కమీషనర్ సి.హరికిరణ్ పేర్కొన్నారు. అతి త్వరలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల నియామక ప్రక్రియను ప్రారంభించి పూర్తి స్థాయిలో సిబ్బందిని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

## ఈ నెల 14 నుండి 'పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు'

- రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయితీల్లో ఒకేరోజు గ్రామసభలు నిర్వహించాం
- ఇందుకుగాను వరల్డ్ రికార్డ్ యూనియన్ అవార్డు అందుకున్నాం..
- ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ. 2081 కోట్ల వేతన బకాయిలు జమ చేశాం
- 2024-25 ఏడాదికిగాను రూ.4,500 కోట్ల నిధులతో పనులకు గ్రామ సభల ఆమోదం

  30 వేల పనులకి పల్లె పండుగలో శ్రీకారం
- ఏడాదిలో కనీసం 100 రోజులు వేతన ఉపాధి.. మెరుగైన జీవనోపాధి కల్పన
- పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు మంజూరైన పనులకు పండుగ వాతావరణంలో భూమిపూజ
- ఉపాధి, ఆర్థిక సంఘం నిధులతో నిర్మాణాలు.. సంక్రాంతికల్లా పూర్తి చేయడమే లక్ష్యం
- వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**అమరావతి,మహానాడు:**

రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 14వ తేదీ నుంచి 20వ తేదీవరకు 'పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు' నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గ్రామీణ కుటుంబాలకు నివాసం ఉంటున్న గ్రామాలలో ఏడాదిలో కనీసం 100 రోజులు వేతన ఉపాధి కల్పించటం, సుస్థిర ఆస్తుల ఏర్పాటు చేసి జీవనోపాధులు మెరుగు పరచటం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ చట్టం ద్వారా ఉపాధి వేతనదారులకు కల్పించిన హక్కులను అమలు చేయాలన్నారు.

పని కోరిన 15 రోజులలో పని పొందే హక్కు, లేనట్లైతే నిరుద్యోగ భృతి, పని ప్రదేశం నివాసానిని 5 కి.మీ.కంటే దూరం ఉంటే రోజూ కూలీకి అదనంగా 10% వేతనం, పని ప్రదేశాల్లో ప్రథమచికిత్స, త్రాగునీరు, నీడ వంటి సౌకర్యాలు కల్పించడం, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన వేతన రేటు రూ. 300 ఇవ్వడం, పని ప్రదేశంలో కూలి మరణించిన లేదా పూర్తిగా అంగవైకల్యానికి గురైన ఆ కుటుంబానికి రూ.50,000/- నష్ట పరిహారం వంటి హక్కులను వారికి అందించాలని సూచించారు.

### 13,326 గ్రామ పంచాయతీల్లో విజయవంతంగా గ్రామసభలు:

ఆగష్టు 23వ తారీఖున రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయితీల్లో మునుపెన్నడూ లేని విధంగా అందరి సహకారంతో ఒకే రోజున గ్రామసభలు నిర్వహించాం. ఇందుకుగాను వరల్డ్ రికార్డ్ యూనియన్ అవార్డు అందుకున్నాం.

ఈ కార్యక్రమం మీ అందరి సహకారంతో చేయగలిగాం. అందుకుగాను మీ అందరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఉపాధి హామీ పథకంలో మే 20వ తేదీ నుండి పెండింగ్ ఉన్న కూలీల వేతనాలను రూ. 2081 కోట్లను చెల్లించాం. ఉపాధి హామీ పథకంలో ఈ ఆర్థిక సంవత్సరం కావలసిన 9 కోట్ల పనిదినాలకు గ్రామ సభల ఆమోదం తీసుకున్నారు.

### రూ. 4500 కోట్ల పనులకు గ్రామసభల ఆమోదం:

ఉపాధి హామీ పథకంలో ఈ ఆర్థిక సంవత్సరం సరిపడా రూ. 4500 కోట్ల రూపాయల పనులకు గ్రామ సభల ఆమోదం తీసుకున్నారు. ఈ 100 రోజుల్లో మీ అందరి సహకారంతో ఉపాధి హామీ కూలీలకు 466.13 లక్షల పనిదినాలను కల్పించడంతో పాటు, 1.07 లక్షల కుటుంబాలకు 100 రోజుల పనిదినాలని పూర్తి చేశాం. అలాగే 46,745 ఎకరాల రైతు భూముల్లో ఉద్యానవన పంటల మొక్కలు నాటించాం.

గ్రామ సభల తీర్మానాల ఆధారంగా ఉపాధి హామీ పథకం కింద ఇప్పటివరుకు 26715 పనులకు 2239 కోట్ల రూపాయలకు జిల్లా కల్లెక్టర్లు పరిపాలన ఆమోదం ఇచ్చారు. మిగిలిన 474 కోట్ల రూపాయల పనులకు పరిపాలన ఆమోదం త్వరితగతిన ఇవ్వాల్సిందిగా కోరుతున్నాం. పల్లె పండుగ కార్యక్రమంలో రూ.4,500 కోట్లు నిధులతో 30వేల పనులు చేపడతాము.

### గ్రామాల్లో పారదర్శకత, ప్రజల్లో జవాబుదారీతనం పెంచాలి

గ్రామాల్లో మరింత పారదర్శకత, ప్రజల్లో జవాబుదారీతనం పెంచేందుకుగాను మంజూరైన పనులను పండుగ వాతావరణంలో భూమిపూజ చేయడానికి సంకల్పించాం. ఈనెల 14 నుండి 20 వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో "పల్లెపండగ - పంచా యతీ వారోత్సవాలు" కార్యక్రమంలో ఈ పనులకు పెద్దఎత్తున భూమి పూజ చేయాలి. శాసనసభ్యులకు ఈ కార్యక్రమం గురించి తెలియజేయాలి.

శంకుస్థాపన కోసం గ్రామ పంచాయితీలు, ఎమ్మెల్యేలవారీగా రోజువారీ రూట్ మ్యాప్‌లను సిద్ధం చేయాలి. గ్రామ సచివాలయ, ఉపాధి హామీ, లైన్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది అందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి.

### కార్యక్రమంలో చేపట్టాల్సిన కార్యకలాపాలు

ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులపై అవగాహన కల్పించాలి. పని యొక్క ఉపయోగం, భవిష్యత్తులో వాటి నిర్వహణపై ప్రజల్లో అవగాహన, బాధ్యత పెంచాలి. రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు ఎలా విజయవంతంగా నిర్వహించామో, అలాగే ఈ "పల్లెపండగ - పంచాయతీ వారోత్సవాలు" నిర్వహించడానికి కృషి చేద్దాం. అలాగే ప్రతి గ్రామ పంచాయితీలో అందరికీ కనిపించేలా 2024-25 సంవత్సరంలో చేపట్టబోయే పనులు, పూర్తి చేసిన పనుల వివరాలు తెలియపరిచే " సిటిజెన్ నాలెడ్జ్ బోర్డు" ఏర్పాటు చేయాలి.

### 2024-25 ఏడాదిలో 25.50 కోట్ల పనిదినాలు

2024-25 ఆర్థిక సంవత్సరానికి 25.50 కోట్ల పనిదినాలు, అలాగే 8 లక్షల కుటుంబాలకు 100 రోజుల పని ఇవ్వడానికి సంకల్పించాం. ఇప్పటిదాకా 17.95 కోట్ల పనిదినాలు కల్పించాం, 1.30 లక్షల కుటుంబాలకు 100 రోజుల పని కల్పించాం. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 3,000 కి.మీ. సిమెంట్ రోడ్లు, 500 కి.మీ. బీటీ రోడ్లు, 65,000 ఎకరాల్లో హార్టికల్చర్, 25,000 ఫార్మ్ పాండ్లు, 22,525 గోకులాలు, 30,000 ఎకరాల్లో ట్రెంచులు అందుబాటులోకి తేవాలని సంకల్పించాం. ఇప్పటికే 200 కి.మీ. సిమెంట్ రోడ్లు, 50 కి.మీ. బీటీ రోడ్లు, 53,257 ఎకరాల్లో హార్టికల్చర్, 11,512 ఫార్మ్ పా%శీ%డ్లు, 1900 గోకులాలు, 20,145 ఎకరాలలో ట్రెంచులు పూర్తి చేయడమైంది. మిగిలినవాటిపై కల్లెక్టర్లు జిల్లా స్థాయిలో సమీక్షలు నిర్వహించి సకాలంలో పూర్తిచేసేందుకు సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలి.

ఫార్మ్ పాండ్లు, గోకులాల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యం

ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనుల్లో పండ్ల తోటలు, ఫార్మ్ పాండ్లు, గోకులాలు వంటి ఆస్తుల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. నీటి ఎద్దడి గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో చెక్ డ్యాంలు, కుంటలు నిర్మించి భవిష్యత్తులో నీటి ఎద్దడి లేకుండా చేయాలి. అన్ని ప్రభుత్వ స%శీ%స్థల భవనాలలో పూర్తిస్థాయి నాణ్యత ప్రమాణాలతో రూఫ్ టాప్ హార్వెస్టింగ్ కట్టడాలను నిర్మించాలి.

ఇప్పటికే ప్రారంభించిన పనుల్లో భాగంగా సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, %దీ% రోడ్లను సంక్రాంతి నాటికి పూర్తి చేసి పెద్ద ఎత్తున అన్ని గ్రామాల్లో మళ్లీ ఘనంగా పల్లె పండుగ నిర్వహించు కుందామని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అనంతరం.. కలెక్టర్లతో మాట్లాడి జిల్లాల్లో పరిస్థితులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇసుక, సిమెంట్ తదితర విషయాల్లో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, డ్వామా పీడీలు, జడ్పీ సీఈవోలు, జిల్లా పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు, ఉపాధి ఏపీవోలు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

3

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 09, అక్టోబర్ 2024 ||



# డిసెంబర్‌లో విశాఖ రైల్వే జోన్‌కు శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి..

అమరావతి, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు పట్టణాల అనుసంధానం చేయాలి కోరాం. దేశంలోని కీలకమైన ఎకనమిక్ హబ్‌ల గుండా బులెట్ ట్రైన్ ప్రయాణం జరుగుతుంది.

బులెట్ ట్రైన్ అనుసంధానంతో పెరగనున్న ఎకానమీ ఆక్టివిటీస్ పెరుగుతాయి. 2026 నుండి బులెట్ ట్రైన్ పనులు ప్రారంభం అవుతాయని అభిప్రాయపడుతున్నా.


రాష్ట్రంలోని ప్రతీ రైల్వే స్టేషన్‌ను ఆధునీకరణ పూర్తి చేయాలని కోరాం. నడికుడి టూ శ్రీకాళహస్తి, కోటపల్లి టూ నర్సాపూర్, కడప టూ బెంగళూరు లైన్ల కోసం మ్యాచింగ్ గ్రాంట్ అడుగుతున్నారు. ఇప్పటికే రూ.75 వేల కోట్ల రైల్వే పనులు రాష్ట్రంలో జరుగుతున్నాం.

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఏపీలో పెట్టేందుకు కేంద్రం సానుకూలంగా ఉంది. దీంతో సెమీ కండక్టర్స్ ఇండస్ట్రీకి డిమాండ్ పెరుగుతుంది. దీనిపై పైనా వర్కవుట్ చేయాలి. లాభనష్టాలు బేరీజు వేసుకుని ముందుకెళ్తాం.

ఫ్యాబ్రికేషన్ ఇండస్ట్రీకి ఏపీని కేరాఫ్ అడ్రెస్‌గా నిలిపి, తద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన. డేటా సెంటర్ భవిష్యత్తులో మంచి ఫ్యూచర్ ఉంటుంది. ఇప్పటికే కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున పలు ప్రతిపాదనలు పంపాం.

ఏపీలో దీనికి సంబంధించిన వ్యవస్థను రూపొందిస్తాం. ఏఐని సమగ్రంగా వినియోగించి సత్వర పాలనలో సత్వర ఫలితాలు సాధిస్తాం. ఏపీలో ఈనెల 22, 23 తేదీల్లో డ్రోన్ సమ్మిట్ నిర్వహిస్తాం. గతంలో ఐటీని ప్రోత్సహించించిన విధంగా నేడు కృత్రిమ మేధను ప్రోత్సహిస్తాం.

హెల్త్ రికార్డ్స్ ద్వారా హార్ట్ ప్రాబ్లమ్, కేన్సర్ ఎంతమందికి ఉందనేది చూసి నిర్ణయాలు త్వరితగతిన తీసుకోవచ్చు. విజయవాడ వెస్టర్న్ బైపాస్ పూర్తవ్వగానే ఈస్టర్న్ బైపాస్ ప్రారంభం అవుతుందని నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని స్టేట్ హైవేలు పూర్తి చేయాలని గడ్కరీని కోరాం.



కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పూరీతో భేటీ అయిన సీఎం చంద్రబాబునాయుడు

రహదారులకు సంబంధించి ఇప్పటికే రూ.50 వేల కోట్ల విలువైన పనులు నడుస్తున్నాయి. రెండేళ్లలో యుద్ధ ప్రాతిపదికన హైవేలు పూర్తి చేయాలని కోరాం. కుప్పం-హొసూరు గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ రోడ్, మూలపేట నుండి వైజాగ్ గ్రీన్ ఫీల్డ్ రహదారి ఏర్పాటుతో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేయాలని కోరాం.

భోగాపురం ఎయిర్ పోర్టుకు, విశాఖ బీచ్ కు ఈ రోడ్ ను అనుసంధానం చేస్తాం. 2025 డిసెంబర్ నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరాం. విజయవాడ నుండి హైదరాబాద్ కు ఎక్స్ ప్రెస్ హైవే ఏర్పాటును కేంద్రం ముందుకు తీసుకెళ్లాం.

అమరావతి 183 కి.మీ ఔటర్ రింగ్ రోడ్ పైనా కేంద్రం తో చర్చ. ఏపీ జీఎస్టీ వదులుకోవడంతో పాటు, ప్రభుత్వ స్థలాలు ఇవ్వడానికి సిద్ధమని తెలిపాం. 2.5 సంవత్సరాల్లో పూర్తి చేయాలని కోరాం. గత ప్రభుత్వం అనంతపురం, అమరావతి హైవేను అమరావతి కడపకు మార్చింది. కొత్తవలసలో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తే సాలూరుకు మార్చారు.

సముద్ర తీరం వెంట 22 వేల ఎకరాలు సాల్ట్ ల్యాండ్ ఉంది. దాన్ని కూడా అప్పగిస్తే ఇండస్ట్రియల్ కు ఉపయోగించుకోవచ్చని కోరాం. గత ప్రభుత్వం చేసిన తప్పులను కూటమి ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో చేయదు.

ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కుల పనులు కూడా ప్రారంభిస్తాం. లెథర్ పాలసీ తీసుకొచ్చి ప్రమోట్ చేస్తాం. పీఎం ఉజ్వల కింద ఏపీకి ఇవ్వాల్సిన 65 లక్షల కనెక్షన్లు ఇవ్వాలని కోరాం. దీపం పథకం కింద కేటాయించాలని కేంద్ర మంత్రి హర్ దీప్ సింగ్ ను కోరాం.



కేంద్రమంత్రి పియూష్ గోయల్‌తో భేటీ అయిన సీఎం చంద్రబాబునాయుడు

బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటుపైనా అధ్యయనం జరుగుతోంది. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపాడులు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. ఎన్.హెచ్.పీ.సీ రూ.1 లక్ష కోట్ల పెట్టుబడితో ఏపీ జెన్ కో గ్రీన్ హైడ్రోజన్ కోసం ముందుకెళ్తున్నాం.

వచ్చే నెలలో ఈ ప్రాజెక్టుకు విశాఖలో ఫౌండేషన్ వేస్తాం. విశాఖ ఉక్కుపై కుమారస్వామితో చర్చించాం. ప్రత్యామ్నాయ అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటున్నాం. రూ. 15 వందల కోట్లు ఇప్పటిదాకా నిధులు కేటాయించారు. ఇబ్బందులను అధిగమించుకుని ముందుకు వెళ్లాలని చూస్తున్నాం.

విశాఖ ఉక్కు తెలుగు ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం కొంత యాజమాన్య నిర్ణాయాల కారణంగా విశాఖ ఉక్కు కర్మాగారం నష్టాల్లో పడింది. సెయిల్ లో విలీనం చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తాం. తాత్కాలిక నిధులతో సమస్య పరిష్కారం కాదు. ప్రైవేటైజేషన్ కాకుండా చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నాం.

గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ నిధులను సరిగా వినియోగించలేదు. కుళాయి ద్వారా నీళ్లందించే అవకాశాన్ని ఉపయోగించలేదు. ఎఫ్ఆర్బీఎం పరిధి దాటి గత ప్రభుత్వం ఇష్టారీతిన అప్పులు చేసింది. రూ. 10 లక్షల కోట్లకు పైగా అప్పుల భారాన్ని గత ప్రభుత్వం చేసింది. రాష్ట్రానికి ఆర్థిక సాయం కోసమే కేంద్రంతో పదేపదే మాట్లాడతున్నాం.

ఏపీలో జాతీయ రహదారులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. చిన్నపాటి భూ సమస్యలు కూడా పరిష్కరించలేదు. రైల్వే లైన్ల గురించి, అండర్ పాస్ లు, స్టేషన్ల ఆధునీకరణ గురించి పట్టించుకోలేదు. కనీసం మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వకపోవడం వల్ల పనులు నిలిచిపోయాయి. కేంద్రం ఇచ్చిన నిధుల్లో ఖర్చు పెట్టిన వాటికి కనీసం గత ప్రభుత్వం యూసీలు ఇవ్వలేదు.

# తిరుపతిలో 'బీఈఈ' లైఫ్ మిషన్ అమలు

మొదటి పేజీ తరువాయి..

4వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నిర్వహించిన పర్యావరణ నిర్వహణపై 4వ అంతర్జాతీయ కాన్ఫరెన్స్ (ఐసీఈఎం)లో దీనిపై ప్రధానంగా చర్చించినట్లు బీఈఈ దక్షిణాది రాష్ట్రాల మీడియా సలహాదారు ఏ చంద్రశేఖరరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఏటా మిలియన్ల మంది భక్తులు సందర్శించే ఈ క్షేత్రంలో మిషన్ లైఫ్ సూత్రాలను ప్రచారం చేయడం ద్వారా, యాత్రికులు, స్థానిక జనాభాను పర్యావరణ హితంగా నడుచుకునేలా చేయాలనేది బీఈఈ లక్ష్యమని ఆయన వెల్లడించారు.

ఈ సదస్సులో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, ఐటీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఆనంద్ మోహన్, ఇక్రిశాట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ స్టాన్‌ఫోర్డ్ బ్లేడ్, ఇటలీలోని బసిలికాటా విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ బెనియామినో ముర్గాంటే,




హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో మిషన్ లైఫ్ ప్రచార చిత్రాన్ని విడుదల చేస్తున్న కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఆనంద్ మోహన్. చిత్రంలో ఇక్రిశాట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ స్టాన్‌ఫోర్డ్ బ్లేడ్, ఐఎస్‌జీ చైర్మన్ డాక్టర్ చౌహాన్, ఐఎస్‌జీ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ డాక్టర్ కె. మృత్యుంజారెడ్డి, బీఈఈ దక్షిణాది రాష్ట్రాల మీడియా సలహాదారు ఎ.చంద్రశేఖర రెడ్డి.

ఐఎస్‌జీ చైర్మన్ డాక్టర్ చౌహాన్, ఐఎస్‌జీ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ డాక్టర్ కె. మృత్యుంజారెడ్డిలతో పాటు ప్రఖ్యాత పర్యావరణవేత్త డాక్టర్ పురుషోత్తం రెడ్డి, ఐఎస్‌జీ, ఐసీఈఎం కార్యదర్శి డాక్టర్ టి.విజయలక్ష్మి పాల్గొని ప్రసంగించారు.

పునరుత్పాదక ఇంధన రాయితీలు, కాలుష్య నిబంధనలు, అటవీ నిర్మూలనకు వ్యతిరేకంగా చేపట్టాల్సిన చర్యలతో సహా ఇంధన సామర్థ్యం, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే విధానాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్రను వీరంతా వివరించారు. హైదరాబాద్, సికింద్రాబాద్, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, బెంగళూరు, మైసూర్, చెన్నై, తిరువనంతపురం వంటి జనాభా ఎక్కువ ఉన్న నగరాలపైనా, గ్రామీణ, పట్టణ ప్రాంతాలపైనా ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని వారు వెల్లడించారు.

గ్లాస్గోలోని కాప్26లో మిషన్ లైఫ్‌ని ప్రారంభించినప్పుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పిన విజన్‌ను సాధించడంలో వ్యక్తులు, సంఘాల పాత్ర చాలా కీలకం. వ్యర్థాలను తగ్గించడం, వనరులను సంరక్షించడం, గ్రీన్ ఎనర్జీ పద్ధతుల వైపు మళ్లడంపై మిషన్ లైఫ్ దృష్టి సారిస్తుంది. ఇందులో భాగంగా ఇంధన సామర్థ్యం, నీటి సంరక్షణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లను తగ్గించడం, స్థిరమైన ఆహార వ్యవస్థలను ప్రోత్సహించడం వంటి సూత్రాలను ప్రజలకు తెలియజేయడానికి బీఈఈ చర్యలు తీసుకుంటోంది.

విద్యుత్ పొదుపు, నీటి సంరక్షణ, వ్యర్థాల తగ్గింపు, ఇ-వ్యర్థాల నియంత్రణ వంటి ఏడు కీలక విభాగాలలో 75 కార్యాచరణ దశలు మిషన్ లైఫ్‌లో ఉన్నాయి. 2028 నాటికి 100 కోట్ల మంది భారతీయులు, ప్రపంచ పౌరులను ఈ యజ్ఞంలో నిమగ్నం చేయాలనే మిషన్ లైఫ్ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో బీఈఈ కీలకపాత్ర పోషించనుంది.

ప్రతి రోజూ 50 వేల నుంచి 1 లక్ష మంది భక్తులు తిరుపతికి వస్తుంటారు. ఇది విభిన్న సాంస్కృతిక, మతపరమైన కార్యకలాపాలకు కేంద్రంగా మారింది. యాత్రికులు, నివాసితులు తమ దైనందిన జీవితంలో ఇంధన -పొదుపు ప్రవర్తనలను స్వీకరించాలి.

ఎల్ఈడీ లైటింగ్‌కి మారడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటిని సంరక్షించడం వంటి విధానాలను పాటించే విధంగా ప్రజలను బీఈఈ ప్రోత్సహిస్తుంది. ఈ ప్రయత్నాలు భారతదేశ శక్తి వినియోగం, పర్యావరణ పరిరక్షణపై గణనీయంగా ప్రభావం చూపగలవని నిరూపించాలని బీఈఈ భావిస్తోంది. భవిష్యత్ చర్యలకు పునాది వేస్తున్న ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 వంటి చురుకైన విధానాలతో ఆంధ్రప్రదేశ్ చాలా కాలంగా ఇంధన సామర్థ్యం, స్థిరమైన అభివృద్ధిలో అగ్రగామిగా ఉంది. తిరుపతిలో బీఈఈ చేపట్టే మిషన్ లైఫ్ అవగాహన కార్యక్రమాలు రాష్ట్ర ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకువెళతాయి.

వాతావరణ మార్పు, పర్యావరణ క్షీణతకు వ్యతిరేకంగా ఏకీకృత పోరాటాన్ని ప్రోత్సహిస్తాయి. మిషన్ లైఫ్ కార్యక్రమాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరుకునేలా రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్(ఏపీఎస్ఈసీఎం), స్థానిక ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి బీఈఈ పని చేస్తుంది.

తిరుపతి ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా పర్యావరణ స్పృహను పెంపొందించడంలో పణ్య క్షేత్రాలు ఉపయోగపడతాయని చాటి చెప్పేలా బీఈఈ చర్యలు తీసుకోనుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర తీర్థయాత్ర కేంద్రాలకు గ్లోబల్ మోడల్‌గా తిరుపతిని మార్చనుంది. ఇక్కడ పర్యావరణ నిర్వహణను ప్రోత్సహించడానికి బీఈఈ చర్యలు చేపట్టనుంది. 2022-23 నుంచి 2027-28 వరకూలో 1 బిలియన్ భారతీయుల వ్యాపార-సాధారణ జీవన విధానంపై మిషన్ లైఫ్ ప్రభావం ఈ క్రింది విధంగా ఉంటుందని అంచనా.

# దసరా పండుగలోపే పెండింగ్ బిల్లులు క్లియర్

- రెగ్యులర్ ఉద్యోగులతో పాటు ఇతర సిబ్బందికి నెల నెల వేతనాలు చెల్లిస్తాం
- ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలకు కొరత లేదు ఎన్ని కావాలంటే అన్ని సరఫరా చేస్తాం
- ఖమ్మం కలెక్టరేట్ మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం,మహానాడు:** గత ప్రభుత్వం సంక్షేమ విద్యార్థులకు సంవత్సరాలుగా భోజన బిల్లులు చెల్లించకపోవడంతో సంక్షేమ రంగం కుప్ప కూలింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తన విద్యాసంస్థల పెండింగ్ బిల్లుల కోసం 114 కోట్లు విడుదల చేశాం. పెండింగ్ బిల్లులు ప్రతినెల 50 శాతం చొప్పున మంజూరు చేస్తూ షాచురేషన్ పద్ధతిన ముందుకు వెళ్తాం.

గత ప్రభుత్వంలో కాస్మోటిక్ చార్జీలు వంటి చిన్న చిన్న బిల్లులు ఏళ్ల తరబడి పెండింగ్లో పెట్టారు. మేము ప్రతి నెల క్లియర్ చేస్తున్నాం. మధ్యాహ్నం భోజనం బిల్లులను ప్రతినెల క్లియర్ చేస్తున్నాం. 10 లక్షల లోపు ఉన్న అన్ని బిల్లులను క్లియర్ చేస్తున్నాం.

మిషన్ భగీరథంలోని ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, గ్రామ పంచాయతీలోని స్వీపర్లు, మధ్యాహ్న భోజన ఏజెన్సీల వేతనాలు ప్రతి నెల చెల్లించేలా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. అత్యంత పేద, కిందిస్థాయి వారికి రెగ్యులర్ ఉద్యోగులతో పాటు నెలవారీగా వేతనాలు చెల్లించేలా దసరా పండగలోపే ఏర్పాట్లు చేస్తున్నాం.



కావాల్సినన్ని ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. దరఖాస్తు చేసుకున్న నెలరోజులలోపే ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేస్తాం. విద్యుత్ శాఖకు సంబంధించి ఏ సమస్య ఉన్న 19 12 డయల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయండి అన్నారు.

రెవెన్యూ రికార్డుల అప్డేషన్ పేరుతో గత పాలకులు బినామీల పేరిట భూములను బదలాయించారు, మేము ఆక్రమణలకు గురైన చెరువులను ప్రజలకు ఇవ్వాలనుకుంటున్నాము. గత ప్రభుత్వంలో కేసీఆర్ ఒక్కడే నిర్ణయాలు తీసుకునేవాడు క్యాబినెట్లో ఇతరులకు మాట్లాడే అవకాశం ఉండేది కాదు. అందుకే మూసి అంశాన్ని రేవంత్ రెడ్డి క్యాబినెట్లో చర్చించారా అని జగదీశ్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు.

పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగా అన్నట్లు ఉంది, ఆయన నిత్యం అబద్ధాలు ఆడతారు అందుకే ఎదుటివారు ఏది మాట్లాడినా ఆయనకు అబద్ధం మాట్లాడినట్టే అనిపిస్తుంది. మాది పూర్తి ప్రజాస్వామ్య క్యాబినెట్ ప్రతి అంశం పైన అందరూ మాట్లాడుతారు.

నదులను పెట్టుబడులుగా మార్చుకొని ఇతర దేశాలు ఆదాయం సమకూర్చుకుంటున్నాయి. హైదరాబాదులో ప్రకృతి పరంగా మనకు మూసి నది ఉంది. అందులో మంచినీరుపారించి, పార్కులో నిర్మించి, ఆ ప్రాంతంలోని నిరాశ్రయులకు అక్కడే ఇల్లు నిర్మిస్తాం. మంచి వాతావరణంలో మూసి వాసులను ఉంచితే ఈ రాష్ట్రంలోని ప్రతిపక్షాలకు వచ్చిన నష్టం ఏంటని ప్రశ్నించారు. వాళ్లు పాలరాతి భవనంలో ఉండాలి.. మూసి ప్రాంతంలోని నివసించేవారు మురికి కూపంలో ఉండాలా అన్నారు. మేం గత పాలకుల లాగా ఎవరినీ కలవకుండా గడిల్లో.. ద్వారాలు మూసుకొని ఉండలేదన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్ ఆయన ఏంటో ఆయనకే తెలుసు. గురు కులాలు ఎప్పుడు పెట్టారు? సర్వేల్, గురుకుల స్కూల్స్ జూనియర్ కళాశాలలు ఎప్పుడు వచ్చాయో అందరికీ తెలుసు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల మోడల్స్ బాహ్య ప్రపంచంలో పెట్టాం. ఇంతటి నాణ్యమైన విద్యాసంస్థలు మాకు వద్దు అనుకునేవారు బయటకు వచ్చి చెప్పండి.

ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి అమెరికాలో అంతర్జా తీయ మైనింగ్ ఎక్స్పో జరుగుతుంది. ఆధునిక యంత్ర పరికరాలు, టెక్నాలజీని వినియోగించి ఎక్కువ బొగ్గును ఎలా తీస్తారు? బొగ్గు ఉత్పత్తిలో చేపడుతున్న భద్రతా చర్యలు అక్కడ ప్రదర్శిస్తారు. సింగరేణి పెద్ద మైనింగ్ వ్యవస్థ ఆ శాఖ మంత్రిగా పలు విషయాలు తెలుసుకోవడానికి అమెరికా, జపాన్లలో పర్యటించాను. పవర్ స్టోరేజీ, గ్రీన్ హైడ్రోజన్ పవర్ ఉత్పత్తి వంటి అంశాలను ఆయా దేశాల్లో అధ్యయనం చేశాం.

విద్యారంగంలో దేశానికి తెలంగాణ ఒక మోడల్గా నిలవ బోతుంది. దేశంలో ఎక్కడా లేనివిధంగా, అన్ని రకాల వసతులతో 5000 కోట్లతో ఈ ఏడాది ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం ప్రారంభిస్తున్నాం. ఈనెల 11న రాష్ట్రవ్యాప్తంగా భూమి పూజలు చేస్తున్నాం.

# రాష్ట్రం కోసం ఢిల్లీ నిధులు తెచ్చుకోలేని నేత జగన్!

- వైసీపీకి ప్రజా సంక్షేం పట్టదు
- మాజీ సీఎంది పెద్ద క్రిమినల్ చరిత్ర
- పోలవరం, అమరావతి పూర్తి చేస్తారని ప్రజలు ఊహించారు
- సాక్షి వార్త పత్రిక కాదు... ఒక రోత పత్రిక, వైసీపీకి కరపత్రం
- లైసెన్స్‌ను ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రద్దు చేయాలి
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్

**మంగళగిరి, మహానాడు:** కటకటాల్లోకి వెళ్లకుండా చూసుకునేందుకుప్రత్యేక విమానంలో ఢిల్లీకెళ్లి గల్లీ గల్లీ తిరిగి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన జగన్ రెడ్డి ఏనాడు ప్రజా సంక్షేమం కోసం రాష్ట్రానికి నిధులు తెచ్చేందుకు ఢిల్లీకి వెళ్లలేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ... నేతల కాళ్లు పట్టుకొని తన సొంత ప్రయోజనాల కోసం పాటుపడ్డారే తప్ప జగన్ ఢిల్లీకి వెళ్లి రాష్ట్రానికి చేసిన మేలు ఒక్కటైనా ఉందా అని ప్రశ్నించారు. ఇంకా రామయ్య ఏమన్నారంటే... జగన్ ఢిల్లీవెళ్లారు గానీ ప్రజా సంక్షేమానికి ఎప్పుడూ ఢిల్లీ యాత్రలు చేయలేదు.

జగన్ రాజకీయ ప్రస్తానమంతా కేసుల నుంచి తప్పించుకోవడానికే వెచ్చించారు. ప్రజాసేవ ఏనాడు చేయలేదు. జగన్ రాజకీయ సేవ చేయడానికి రాజకీయాల్లోకి రాలేదని నేను వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నాను. కొందరు ప్రజా సేవచేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని చెప్పి తమ పబ్బం గడుపుకుంటుంటారు. జగన్ ఆ కోవకు చెందినవాడే. జగన్ రాజకీయాల్లోకి వచ్చి పార్టీ పెట్టేనాటికే ఆయనపై బోలెడు కేసులున్నాయి. ఆయనకు పెద్ద క్రిమినల్ చరిత్ర ఉంది. 16 నెలలు చెంచల్ గూడ జైల్లో రిమాండ్



ఖైదీగా ఉండిన విషయం అందరికీ తెలిసిందే.

కేసుల నుంచి తప్పించుకోవడానికి, కేసుల నుండి రక్షణ పొందడానికి, జైలుకు పోకుండా తనకు తాను కాపాడుకోవడంకోసం ఆయన రాజకీయ పార్టీ పెట్టి రాజకీయాలు నడుపుతున్నాడంటాను. దీనికి జగన్ సమాధానం చెప్పగలరా? కాదనగలరా? జగన్ అయిదేళ్ళలో 29 సార్లు ఢిల్లీ వెళ్లారు. వెళ్లినప్పుడల్లా ప్రజలు చకోర పక్షుల్లాగ ఎదురుచూశారు. ఢిల్లీ నుండి నిధుల మూటలు మోసుకొస్తారని, కోట్లాది రూపాయల రాయితీలు తెస్తారని, ప్రజా సంక్షేమం కోసం పథకాలు మంజూరు చేయించుకొని వస్తారని నిరీక్షించారు. వారి ఎదురుచూపులు ఎదురుచూపులుగానే మిగిలిపోయాయి.

పోలవరం పూర్తి చేయడానికి గ్యారంటీగా నిధులు తెస్తారనుకున్నారు. ఉత్తి చేతులతో వచ్చారు. అమరావతి నిర్మాణం బ్రహ్మాండంగా జరుగుతుంది.. తమ కష్టాలు తీరుతాయని జనం ఆశించారు. వారి ఆశలు నిరాశలయ్యాయి. ఢిల్లీ విభజన హామీలు నెరవేర్చుకొని వస్తాడనుకున్నారు. ఏ ఒక్క హామీని నెరవేర్చుకొని రాలేదు. అన్నీ తుస్సు మనేలా ఏమీ చేయలేదు. ప్రధాని వద్ద సాగిలబడి తన కేసుల మాఫీ గురించి విన్నవించుకొని తిరిగి కారెక్కి విజయవాడ వచ్చేసేవాడు.

చంద్రబాబు ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిశారు. ముఖ్యమైన మంత్రులను కూడా కలిశారు. స్వయంగా కేంద్ర మంత్రే చంద్రబాబు ఉన్న చోటికి వచ్చారు. అదీ.. చంద్రబాబు ఢిల్లీలో పొందే గౌరవం. చంద్రబాబు ఢిల్లీ వెళ్లినప్పుడల్లా ప్రెస్ మీట్ పెడతారు. రాయితీలను వివరిస్తారు. 2,800 కోట్ల నిధులను ఢిల్లీ నుండి సాధించడం గొప్ప విషయం. పోలవరం ప్రాజెక్టుకు ఈ నిధులు ఇస్తామన్నారని చంద్రబాబు బాహాటంగా ప్రకటించారు. జగన్ ఇలా ఏనాడైనా ప్రకటించారా? ఇన్నాళ్లు తాను కోర్టుకు వెళ్లనవసరం లేదని, కేసుల విచారణ అంత స్పీడుగా రాదులే అనే ధోరణితో ఇన్నాళ్లు ఉన్నారు.

రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ఆయన చేసిందేమీలేదు. వరద బాధితుల సహాయార్థం15వేల కోట్లు ఇస్తామని ఢిల్లీలో చెప్పారు. మీరు వెళ్లినప్పుడు అలా చెప్పారా? విశాఖ స్టీల్ ప్లాంట్ ను కదల్చడానికి వీలులేదని చంద్రబాబు ఢిల్లీ పెద్దలతోను, ప్రధానితోను అన్నారు. మీరెప్పుడైనా ఇలా చెప్పారా? రాష్ట్రంలో 8 జిల్లాలు వెనుకబడి పోయాయని, ఆ 8 జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కావాలని పట్టుబట్టి చంద్రబాబు తీసుకొచ్చారు. మీరెప్పుడైనా అలా తెచ్చారా? రాష్ట్ర అభివృద్ధి గురించి ఎప్పుడైనా మాట్లాడారా? రాష్ట్ర గౌరవాన్ని ఢిల్లీలో విపరీతంగా పెంచిన ఘనాపాటి చంద్రబాబు. ప్రజల తరపున ముఖ్యమంత్రిగా ఢిల్లీలో మాట్లాడేవారు.

జగన్ సొంత విషయాలు తప్పితే ప్రజల గురించి ఏనాడు మాట్లాడలేదు. జగన్ విభజన హామీల్లో ఒక్క హామీనైనా నెరవేర్చమని ఢిల్లీ పెద్దలను ఏనాడైనా అడిగారా? డిశెంబర్ లో విశాఖ రైల్వే జోన్ వస్తుందని సాక్ష్యాత్తు రైల్వే మంత్రే చంద్రబాబుతో అన్నారు. రాష్ట్ర ప్రజల కోసం ఇటువంటివేమైనా జగన్ సాధించారా? ఆనాడు వైసీపీ అఘాయిత్యాలను నిలదీసినందుకు రఘురామకృష్ణంరాజు ప్రత్యేక విమానంలో తీసుకెళ్లి ఆయనను కొట్టి కక్ష సాధించుకున్నారు. మోడీ వద్ద సాగిలపడడంవల్లే ఒక్క రోజు కూడా కోర్టుకు వెళ్లలేదు. ఈ విషయం నిజం కాదని చెప్పగలరా? ముఖ్యమంత్రికి ఒక న్యాయం, మామూలు నిందితులకు ఒక న్యాయమా? ఎందుకిలా జరుగుతోంది. జగన్‌కే ఈ వెసలుబాటు ఉంది? ఏ చట్టంలో ఇలా ఉందో న్యాయకోవిదులు చెప్పగలరా? పదవిపోయి నాలుగు నెలలైనా కోర్టుకు వెళ్లలేదు.

చట్ట ప్రకారం అతనికి శిక్ష పడాలి. సీబీఐ 11 కేసులు, ఈడీ 5 కేసులు నమోదు చేసింది. అవి ఎప్పుడు అవుతాయి?. 2012 లో జగన్ పై ఛార్జిషీట్లు వేస్తే ఇంతవరకు విచారణకు హాజరవలేదు. గతంలో దేశ ప్రధాని ఇందిరాగాంధి, అంతులే లాంటివారినే అరెస్టు చేసి జైల్లో పెట్టారు. ఇతను వారికన్నా గొప్పవాడా? జగన్ లో ఏమైనా ప్రత్యేకత ఉందా? ఈ ప్రత్యేకత అందరు నిందితులకు వర్తిస్తుందా? లేక జగన్ కు ఒక్కడికేనా? జగన్ పేరులో, హోదాలో గొప్పతనమేమైనా ఉందా? భారతదేశ పౌరుడిగా నేను అడుగుతున్నాను. ఈ విషయాలు తెలుసుకోవాలనే జిజ్ఞాస, కోరిక నాలో ఉన్నాయి.

సీఎంగా ఉంటే కోర్టులకు హాజరుకానవసరం లేదా? జగన్ తనకు శిక్షలు పడకుండా చూడండని ఢిల్లీ వెళ్లాడే తప్ప ప్రజల కోసం కాదు. ఐదు సంవత్సరాలు సీఎంగా జగన్ కోర్టుల విచారణకు హాజరు కాలేదు..ఇప్పుడు ఎమ్మెల్యేగా మాత్రమే ఉన్నారు. నాలుగు నెలలుగా కోర్టులకు ఎందుకు హాజరు కావడం లేదు.. మతలబు ఏంటి? విపత్తుల సమయంలో చంద్రబాబునాయుడు పోషించిన పాత్ర తీరును దేశ ప్రజలందరూ అభినందించారు. జగన్ సాక్షి పత్రికలో మాత్రం దగుల్బాజీ రాతలు రాయిస్తున్నారు. సాక్షి వార్త పత్రిక కాదు ఒక రోత పత్రిక. అది వైసీపీకి కరపత్రంగా మారింది. అందులో సందేహమేమీ లేదు. సాక్షి లైసెన్స్‌ను ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రద్దు చేయాలి.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 09, అక్టోబర్ 2024 ‖







సీనియర్ సినీ నటులు రాజేంద్రప్రసాద్‌ను పరామర్శించిన మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

# నేడు కనకదుర్గ దేవాలయానికి సీఎం చంద్రబాబు

- కుటుంబ సమేతంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు
- అందరికీ ఉచిత దర్శనాలే
- ఏర్పాట్లపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమీక్ష

విజయవాడ,మహానాడు:

దసరా నవరాత్రి ఉత్సవాల్లో కీలకమైన మూలా నక్షత్రం ఉన్న పర్వదినం నాడు తెల్లవారుజామున మూడు గంటల నుంచి భక్తులు దర్శనం చేసుకుంటారని.. అసంఖ్యాకంగా భక్తులు తరలివచ్చే పరిస్థితుల్లో, నేడు అమ్మవారి దర్శనానికి అందరిని ఉచిత క్యూ లైన్ల లోనే పంపిస్తామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.

ఇంతవరకు కొనసాగిన 100,300,500 రూపాయల టికెట్లతో పాటు వీఐపీ దర్శనాలు వంటివి 9వ తేదీన (మూలా నక్షత్రం రోజున) ఉండవని, ఏర్పాటుచేసిన క్యూలైన్లు అన్నింటి ద్వారా, భక్తులందరికీ అమ్మవారి దర్శనం ఉచితంగానే కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్టు ఆయన వెల్లడించారు.

ముఖ్యమంత్రి సందర్శన, భక్తులకు కలిగించే ఏర్పాట్లు తదితర అంశాలపై మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు తదితరులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

అనంతరం మంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు. మూలా నక్షత్రం సందర్భంగా ప్రతి ఏటా ముఖ్యమంత్రి కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడం అనేది సంప్రదాయమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మధ్యాహ్నం రెండు నుంచి మూడు గంటల మధ్యలో కుటుంబ సమేతంగా అమ్మవారి గుడికి రానున్నారని తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా, భద్రతా కారణాల



రీత్యా ఆ సమయంలో పరిమిత సంఖ్యలోనే ప్రజాప్రతినిధులను, అధికారులను దేవాలయంలోనికి అనుమతించాలని నిర్ణయించామని తెలిపారు. కేవలం సీఎం,వారి కుటుంబ సభ్యులు మాత్రే అంతరాలయంలోకి వెళతారని వివరించారు.

పూజా కార్యక్రమాల అనంతరం సమయం అనుకూలిస్తే, దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను సీఎం చూస్తారని మంత్రి ఆనం వెల్లడించారు.

సి ఎం ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న సమ యంలో కూడా కొన్ని క్యూలైన్ల ద్వారా భక్తులకు అమ్మవారి దర్శనం కొనసాగేలా చూడడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ముఖ్యమంత్రి తిరిగివెళ్ళిన తర్వాత సాయంత్రం నాలుగు గంటల నుంచి అర్ధరాత్రి వరకు ఐదు క్యూ లైన్‌ల నుంచి భక్తులకు అమ్మవారి దర్శనం కలిగించేలా ఏర్పాటు చేశామని మంత్రి వివరించారు. క్యూలైన్‌లో ఉన్న భక్తులకు మంచినీళ్లు, పాలు, మజ్జిగ వంటివి ఎప్పటి లాగానే పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.

# సునీల్‌పై వేటు తప్పదా?

## 15రోజుల్లోగా వివరణ ఇవ్వాలని నోటీసు

విజయవాడ,మహానాడు:

సీనియర్ ఐపిఎస్ అధికారి పి.వి.సునీల్ కుమార్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆయనపై ఛార్జెస్ ఫ్రేమ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. సీఐడీ అధికారులు కస్టడీలో తనపై దాడి చేశారంటూ, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఇచ్చిన ఫిర్యాదుతో నగరం పాలెం పోలీస్ స్టేషన్‌లో ఇటీవల పోలీసులు కేసు నమోదు చేశారు.

కేసుపై ఎక్స్ వేదికగా సునీల్ కుమార్ పోస్టు పెట్టారు. "సుప్రీంకోర్టులో మూడేళ్లు నడిచి, సాక్షాత్తూ సుప్రీంకోర్టు తిరస్కరించిన కేసులో కొత్తగా ఎఫ్ ఐఆర్ వేయడాన్ని ఏమనాలో మీ విజ్ఞతకే వదిలేస్తున్నా" అంటూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని విమర్శిస్తూ, ఆయన పోస్టు పెట్టారు.

అఖిల భారత సర్వీసు 1969 నిబంధనల



ప్రకారం దీన్ని మిస్ కాండక్ట్‌గా ప్రభుత్వం పేర్కొంది. దీనిపై 15 రోజుల్లోగా లిఖితపూర్వకంగా లేదా, వ్యక్తిగతంగా సమాధానం ఇవ్వాలని ఉత్తర్వులు జారీచేసింది. నిర్దేశిత గడువులోగా వాదనలు వినిపించకపోతే, తమ వద్ద ఉన్న వివరాలు, అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

# ఢిల్లీకి కప్పం కట్టేందుకు మూసీ సుందరీకరణ

- రేవంత్ రెడ్డి తాబేదార్ల కోసం హైడ్రా,మూసీ వచ్చింది
- సుందరీకరణపై మంత్రివర్గంలో చర్చ జరిగిందా?
- చర్చకు భట్టి విక్రమార్క సిద్ధమా?
- తెలంగాణ భవన్ అంటే తెలంగాణ ప్రజలకు ఓ ధైర్యం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే జి.జగదీష్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

హైడ్రా,మూసీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురి అయింది. బడే భాయ్ నోట్ల రద్దుతో ఏం తప్పు చేశారో, ఇక్కడ చోటా భాయ్ హైడ్రా విషయంలో తప్పు చేశారు. నల్లధనం బయటకు తెస్తానని మోడీ 2014 ఎన్నికల ప్రచారంలో చెప్పారు. నోట్ల రద్దు దేశ ఆర్థిక రంగాన్ని నాశనం చేసింది.

హైడ్రా ఎవరి మీద కక్షతో తెరపైకి తెచ్చారు. ఢిల్లీకి కప్పం కట్టేందుకు మూసీ సుందరీకరణ అంటున్నారు. మూసీ సుందరీకరణ ఎవరి కోసమో చెప్పాలి. రేవంత్ రెడ్డి తాబేదార్ల కోసం హైడ్రా,మూసీ వచ్చింది. లక్షా 50 వేల కోట్లు అని ఎవరు చెప్పారని డిప్యూటీ సీఎం అంటున్నారు. మూసీ సుందరీకరణపై మంత్రివర్గంలో చర్చ జరిగిందా? చర్చకు భట్టి విక్రమార్క సిద్ధమా?

మీ చేతికి అధికారం వచ్చాక ఏం జరిగిందో చర్చకు రెడీనా?

ఎఫ్.టి.ఎల్ లో ఉన్న ప్రాజెక్టులను కూలగొట్టే దమ్ము నీకు,నీ ముఖ్యమంత్రికి ఉందా? మూసీతో లక్ష కోట్ల ప్రజాధనం వృధా అవుతుంది. ఇప్పటికే వెయ్యి కోట్ల విలువైన పేదల ఇండ్లు కూల్చారు. మీ కడుపు నింపుకునేందు కోసమే మూసీ ప్రాజెక్టు. డబ్బుల కోసం హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను నాశనం చేస్తున్నారు.



అబద్దాలు చెప్పడంలో భట్టి రేవంత్ రెడ్డిని మించిపోతున్నారు. డబ్బులు సంపాదించడంలో భట్టి సీఎంతో పోటీ పడుతున్నారు. బుకాయింపులతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. మూసీపై ప్రణాళిక మీ దగ్గర ఉందా? మూసీ నీళ్లను మురికి నీళ్లుగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. పాత బాసులు, కొత్త బాసులు కారణం. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ మహమ్మారికి కాంగ్రెస్ కారణం కాదా?

ఫ్లోరోసిస్ ను రూపుమాపింది బిఆర్ఎస్ ప్రభుత్వం. మూసీ ప్రక్షాళనకు 16 వేల కోట్లతో బిఆర్ఎస్ పనులు ప్రారంభించింది. కేసీఆర్ హయాంలోనే ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకు త్రాగునీరు అందించాము. కొండపోచమ్మ సాగర్ నుండి హిమాత్ సాగర్ కు నీళ్లు తీసుకువచ్చే కార్యక్రమానికి. కేసీఆర్ శ్రీకారం చుట్టారు.

మీకు చేతకాకపోతే చేయడానికి మేము రెడీగా ఉన్నాం. మేము ఇచ్చిన 24 గంటల కరెంటు ఇవ్వడం మీకు చేతకావడం లేదు. రుణమాఫీ పూర్తి చేస్తానని చేయలేదు. కేసీఆర్ ఇచ్చిన పింఛన్లు మాత్రమే ఇస్తున్నారు. తులం బంగారం ఇస్తామని చెప్పి కేసీఆర్ ఇచ్చిన కళ్యాణాలక్ష్మి ఇస్తున్నారు.

రైతు భరోసా ఇప్పటి వరకు ఇవ్వలేదు.

వరికి బోనస్ ఇస్తామని ఇవ్వడం లేదు. కమిషన్లు రావనే రైతుబంధు ఇవ్వడం లేదు. సంక్షేమ పథకాలు అందుకే అమలు కావడం లేదు. మూసీకి లక్షా 50 వేల కోట్లు ఎక్కడి నుండి తీసుకువస్తారు? హాస్టల్స్ లో ఇప్పటి వరకు 26 మంది విద్యార్థులు చనిపోయారు. ప్రజలు ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు.

చాలామంది నియంతలు పోయారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. ఉన్నత స్థాయి అధికారులు ప్రభుత్వానికి అనుకూలంగా పని చేస్తున్నారు. సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్న వారికి లుక్ ఔట్ నోటీసులు ఇస్తున్నారు.

మూసీ పేరుతో డబ్బులు దండుకునే ప్రయత్నాన్ని అడ్డుకుంటాము. సోషల్ మీడియా వాళ్ళను చూసి భయపడుతున్న రేవంత్ రెడ్డికి కేసీఆర్ కావాలా? తెలంగాణ భవన్ అంటే కేవలం భవనం కాదు .తెలంగాణ ప్రజలకు ఓ ధైర్యం ,ఆత్మ గౌరవానికి ప్రతీక అని కేసీఆర్ అపుడే చెప్పారు. మూసీ రివర్ ఫ్రంట్ ,హైడ్రా బాధితులు తెలంగాణ భవన్ కు తండోపతండాలుగా రావడం కేసీఆర్ అన్న మాటలను రుజువు చేసింది. హర్యానా ఎన్నికల్లో స్థానిక పరిస్థితుల ఆధారంగా బీజేపీ గెలిచింది.





# అమ్మవారి ఆశీస్సులతో అభివృద్ధి పథంలో తెలంగాణ

- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

జోగులాంబ గద్వాల జిల్లా,మహానాడు:

శ్రీ జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, ఆలయ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.

మంగళవారం దేవి శరన్నవరాత్రులు సందర్భంగా అలంపూర్ లోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రికి దేవాలయ అర్చకులు స్వాగతం పలికారు. ముందుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం సందర్శించి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించిన తర్వాత, అర్చకులు అమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం బహుకరించి ఆశీర్వాదాలు అందజేశారు. తదనంతరం మంత్రి ప్రస్తుతం జరుగుతున్న ప్రసాద్ పథకం పనులను పరిశీలించారు. పథకం ప్రణాళికను మ్యాప్‌లో చూసి, ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పథకం పరిసరాలను కూడా తనిఖీ చేసి, పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తి పీఠమైన శ్రీ జోగులాంబ దేవి,శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. దేవీ శరన్నవరాత్రులు సందర్భంగా కళ్యాణ పట్టువస్త్రాలు సమర్పించడం జరిగిందని పేర్కొన్నారు. కృష్ణా, తుంగభద్ర నదుల కలయిక ఈ క్షేత్రానికి ప్రత్యేకతను ఇస్తుందని, అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఇక్కడ నవబ్రహ్మాణుల పూజల కారణంగా ప్రజల కష్టాలు, సమస్యలు తీరుతాయని, ఈ ఆలయాన్ని "దక్షిణ కైలాసం" అని కూడా పిలుస్తారని తెలిపారు. మన రాష్ట్రంలో ఇలాంటి పుణ్యక్షేత్రం ఉండటం అదృష్టమని, ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు.

టెంపుల్ టూరిజం అభివృద్ధి, ఎకో టూరిజం పురావస్తు శాఖలతో సమన్వయం చేసి, ఈ అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ప్రగతిని సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం కేంద్రం, రాష్ట్రం నుండి కావాల్సిన నిధులు సమకూర్చే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పుష్కర్ ఘాట్ దగ్గర స్నానం కోసం మంచి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఆలయ పరిసరాలలో పెండింగ్‌లో ఉన్న ప్రసాద్ పథకం పనులను త్వరగా పూర్తి చేస్తామని ఇందుకోసం సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నవరాత్రుల సమ యంలో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆలయ ఈవోకు ఆదేశించారు. అంతకు ముందు హరిత హోటల్‌లో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు పుష్పగుచ్ఛం అందజేసి, మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.





# ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుక

హైదరాబాద్,మహానాడు: ఎన్టీఆర్ భవన్‌లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళల ఆధ్వర్యంలో "బతుకమ్మ" వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డి పద్మావతి ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలను పాడి, ఆడారు.

బతుకమ్మ వేడుకలు తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సమిష్టి చైతన్యానికి ప్రతీక. నవ చైతన్యంతో జీవనాన్ని అనుగ్రహించే ప్రాణ శక్తి బతుకమ్మ. పుష్పాలతో దైవాన్ని ఆరాధించడం పరిపాటి. అయితే, ఆ పూల అమరికనే దైవస్వరూపంగా భావించి పూజించడమే బతుకమ్మ విశిష్టత. సమస్త ప్రకృతికి సూచికగా పూల దొంతరలను పేర్చి నవరాత్రుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మను ఆట, పాటలతో ఆరాధిస్తారు.

ఈ కార్యక్రమంలో జాతీయ పార్టీ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న, మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, సూర్యదేవర లత, మేక సుభాషిణి, ప్రమీల, సరస్వతి, ఆశాబిందు, సురేఖ, లలిత, శశికళ, మల్యావతి, ర%ఝు%్ణనీ, అజ్మీరా ప్రేమలత, మహిళా కార్యకర్తలు, పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ నాయకులు అజ్మీరా రాజునాయక్, శ్రీనివాసా నాయుడు, మ్యాడం రామేశ్వర్ రావు, పోలంపల్లి అశోక్, పైడి గోపాల్ రెడ్డి, కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, వేజెండ్ల కిశోర్, శ్రీశైలం మహానంది, నాయుడు రామకోటేశ్వర్ రావు, రత్నాకర్ రావు పాల్గొన్నారు.




# ప్రసాదంతోపాటు మొక్క ఇవ్వాలనే షిండే ఆలోచన బాగుంది

- రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో ఇచ్చే విషయమై ముఖ్యమంత్రితో చర్చిస్తా: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- ఆధ్యాత్మికతకు పర్యావరణ శక్తి కలిస్తే భావితరాలకు మేలు
- ముంబైలోని మూడు ఆలయాల్లో వృక్ష ప్రసాదం పంపిణీ: ప్రముఖ నటులు షాయాజీ షిండే
- మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్‌తో సమావేశమైన షాయాజీ షిండే

మంగళగిరి,మహానాడు:

ఆలయాల్లో ప్రసాదంతోపాటు ఒక మొక్క కూడా భక్తులకు ఇస్తే పచ్చదనాన్ని పెంపొందించవచ్చు అనే షాయాజీ షిండే సూచనను స్వాగతిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. అభినందనీయమైన ఆలోచన అన్నారు. ఆయన చేసిన సూచన అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చిస్తామని చెప్పారు.

మంగళవారం రాత్రి ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్‌తో ప్రముఖ నటులు షాయాజీ షిండే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తన ఆలోచనలు పంచుకున్నారు. ఈ విధంగా వృక్ష ప్రసాద్ యోజనను మహారాష్ట్రలో మూడు ప్రముఖ ఆలయాల్లో అమలు చేస్తున్నారని షిండే తెలిపారు. ఈ సందర్భంగా మొక్కలు, వాటి విశిష్టత గురించి మరాఠీలో రాసుకున్న కవితను పవన్ కళ్యాణ్‌కి చదివి వినిపించారు. ఆ కవితను పవన్ కళ్యాణ్ ప్రశంసిస్తూ ఆ మరాఠీ కవితను తెలుగులో అనువదించి చెప్పడం విశేషం. ఈ సందర్భంగా షాయాజీ



షిండే మాట్లాడుతూ వచ్చే తరాలకు సుందరమైన పర్యావరణం అందించాలంటే చిన్ననాటి నుంచే నేటి తరానికి మొక్కల విశిష్టతను తెలపాల్సిన అవసరం ఉంది. దీని కోసం ఆల యాలకు పూజల నిమిత్తం వచ్చే భక్తులకు ప్రసాదంతోపాటు మొక్కలను అందించి వాటిని పెంచేలా ప్రోత్సహించాలి. ఈ ఆలోచన నాకు ఎప్పటి నుంచో ఉంది. మహా రాష్ట్రలో సిద్ధి వినాయక ఆలయం, దగదుశేఠ్ గణపతి ఆలయం, మహాలక్ష్మి ఆలయాల్లో వృక్ష ప్రసాద్ యోజన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. విరివిగా మొక్కలను నాటడం తన జీవన అలవాట్లలో భాగం అయ్యింది. నా తల్లి కన్ను మూసినప్పుడు ఆమె బరువుకు సరితూగే విత్తనాలను చాలా ప్రాంతాల్లో నాటాను. ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్ తో పంచుకున్నారు. దేవాలయాలకు వెళ్లే భక్తులకు ప్రసాదాలతోపాటు మొక్కలను దేవుడు ఇచ్చిన బహుమతిగా అందిస్తే వాటిని వారు నాటడం, సంరక్షించడం దైవ కార్యంగా భావిస్తారు. ఆధ్యాత్మికతకు పర్యావరణ శక్తి కలిస్తే భావి తరాలకు మేలు కలుగుతుంది" అన్నారు.



## జోగులాంబ ఆలయంలో 'కొండ'ంత సంబరం

జోగులాంబ అమ్మవారి దర్శనానంతరం మంత్రి కొండా సురేఖ గారు దేవాలయ ఆవరణలో కాసేపు సేదతీరారు. ఆలయం పరిసరాల్లోని బ్యాంగిల్ స్టోర్ లో తనకు నచ్చిన గాజులను కొనుక్కుని మురిసిపోయారు. చేతుల నిండా గాజులు వేసుకొని ఫోటో గ్రాఫర్ ల కోరిక మేరకు ఫోటోలకు పోజిచ్చారు. ఈ సందర్భంగా తనతో పాటు ఉన్న పలువురు మహిళలకు గాజులు వేసుకోవడం వెనుక శాస్త్రీయ కోణాన్ని మంత్రి సురేఖ తెలిపారు. గాజులు మణికట్టుపై కలిగించే ఒత్తిడి ద్వారా శరీరంలో రక్తప్రసరణ ఎలా మెరుగవుతుందో వివరించారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 09, అక్టోబర్ 2024 ||



## వరద బాధితులకు కంఫర్ట్ హెూమ్స్ వితరణ



**విశాఖపట్నం, మహానాడు:**
విజయవాడ వరద బాధితులకు చేతనైన సాయం చేసేందుకు జీవీఎంసీ 95వ వార్డు పరిధి పురుషోత్తపురంలోని కంఫర్ట్ హెూమ్స్ నివాసితులు నడుం కట్టారు.

అసోసియేషన్ పిలుపుమేరకు స్పందించిన నివాసితులు అందచేసిన రూ.50 వేలు చెక్ రూపంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సుజాతనగర్ శాఖ మేనేజర్ సూర్యనారాయణ ద్వారా మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ కు పంపించారు. ఈ కార్య క్రమంలో సంఘం అధ్యక్షుడు వి.రామకృష్ణ,కార్యదర్శి ఎం.సత్య నారాయణ, దేవాలయ కమిటీ కార్యదర్శి తాడిమేటి మాధవ్, కోశాధికారి ఆలమూరి కేశవరావు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు
# విడుదల చేయని అసమర్థ సర్కార్

- సీఎం రేవంత్‌పై హరీష్‌రావు ఫైర్



**హైదరాబాద్,మహానాడు:**
ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా, సుమారు 13 లక్షల మంది విద్యార్థుల జీవితాలను కాంగ్రెస్ ప్రభుత్వం అగమ్య గోచరంగా మార్చిందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

టీసీ, ఇతర సర్టిఫికెట్లు యాజమాన్యాలు ఇవ్వడం లేదు. దీనివల్ల విద్యార్థులు విద్యాసంవత్సరం కోల్పోయే పరిస్థితి వచ్చిందన్నారు. దీనివల్ల విద్యార్థు లతో పాటు, తల్లిదండ్రులు, కాలేజి యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక, మానసిక ఆందోళనకు గురవుతున్నా రన్నారు.

ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదని మండిపడ్డారు. విద్యా వ్యవస్థ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి ఇంతకు మించిన ఉదాహరణ లేదన్నారు.

తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 19 వేల కోట్లను ఫీజు రియంబర్స్మెంట్ కోసం విడుదల చేయడం జరిగిందన్నారు.ప్రతి ఏడాది సగటున క్రమం తప్పకుండా రెండు వేల కోట్లు విడుదల చేసిందని, కరోనా వంటి సంక్షోభ సమయంలోనూ ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికి కేవలం విద్యార్థుల భవిష్యత్తును, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల్లో ఒక్క రూపాయి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్య పట్ల తమకున్న ప్రాధాన్యాన్ని చాటి చెపుతున్నదన్నారు.

మంగళవారం తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పిజి కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులు మాజీ మంత్రి హరీష్ రావును కలిసి తమ కష్టాలు చెపుకొని ఆవేదన చెందారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల జరుగుతున్న ఇబ్బందులను వివరించారు.

దసరా, దీపావళి వేళ సిబ్బందికి జీతాలు కూడా చెల్లించలేక పోతున్నామన్నారు. సిబ్బంది నుండి తమపై విపరీతమైన ఒత్తిడి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేసారు. భవనాల అద్దెలు చెల్లించలేక, తెచ్చిన అప్పులు వడ్డీలు కట్టలేక, కొత్త అప్పులు దొరకక కళాశాలల నిర్వహణ భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ బకాయిలు చెల్లించేలా ప్రభుత్వాన్ని నిలదీస్తామని, ఈ విషయంలో బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.

## పర్యాటకుల, పెట్టుబడుల గమ్యస్థానంగా
# తెలంగాణను ఆవిష్కరిస్తాం

- రండి.. కొత్త ప్రదేశాలను చుట్టేసి, కొత్త అనుభూతులు, సరికొత్త అనుభవాలు పోగేసుకొండి
- పెట్టుబడులు పెట్టడానికి తెలంగాణ అనువైన రాష్ట్రం
- రాష్ట్ర పర్యాటకంపై అంతర్జాతీయ స్థాయి ప్రచారం
- పర్యాటక, వ్యాపార రంగాల్లో తెలంగాణ సామర్థ్యాన్ని తెలియజేయడానికి ఇదో మంచి వేదిక
- లాస్ ఏంజెల్స్‌లో తెలంగాణ టూరిజం రోడ్ షోలో మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్,**
సీయం రేంవత్ రెడ్డి ఆలోచనల మేరకు.. ఘనమైన తెలంగాణ చరిత్ర, సంస్కృతి, వారసత్వం కేంద్రంగా పర్యాటకాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రపంచస్థాయి మౌలిక వసతుల కల్పనతో ముందుకెళుతున్నట్లు పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటు, వారసత్వాన్ని కాపాడుకునేందుకు.. నూతన పర్యాటక విధానాన్ని రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణకు పర్యాటకులను ఆకర్శించడం, పర్యాటకుల, ప్రపంచ పెట్టుబడిదారుల గమ్యస్థానంగా తెలంగాణను ఆవిష్కరించడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు.. లాస్ ఎంజెల్స్ లోని డబుల్ ట్రీ హెూటల్‌లో నిర్వహించిన తెలంగాణ టూరిజం రోడ్ షోలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయులు, విదేశీ ప్రతినిధులు, పర్యాటకులు, అక్కడి అధికారులు ఉత్సా హంగా పాల్గొన్నారు. సంప్రదాయం, ఆధునికత రెండింటి కలబోత తెలం గాణ అని అభివర్ణించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్ర దాయాలు, వారసత్వ సంపద, సహజమైన ప్రకృతి అందాలు, కనువిందు చేసే జలపాతాలు, నదులు, సెలయేర్లు, దేవాలయాలు, తెలంగాణ జానపద కళలు, ఎకో టూరిజం, మెడికల్ టూరిజం, బతుకమ్మ పండుగ గొప్పతనం, పెట్టుబడుల అవకాశాలను మంత్రి హైలైట్ చేశారు. రాష్ట్ర ప్రజల సాంస్కృతిక జీవన విధానాలు, ఆతిథ్య సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు, పండుగలు పర్యాటకుల మనసులను దోచుకుంటాయని, కొత్త ప్రదేశాలను చుట్టేసి, కొత్త అనుభూతులు, సరికొత్త అనుభవాలు పోగేసుకోవాలని అంతర్జాతీయ పర్యాటకులకు తెలంగాణ రాష్ట్రానికి ఆహ్వానం పలికారు.

అలాగే పర్యాటకంతో పాటు తెలంగాణలో పెరుగుతున్న పెట్టుబడుల అవకాశాలను ప్రస్తావించారు. హైదరాబాద్ నగరం దేశంలో మినీ ఇండియా గా ప్రసిద్ధి పొందిందని, ఆ నగరం ప్రపంచ స్థాయి ఐటీ, ఆరోగ్య సంరక్షణ, ఫార్మాస్యూటికల్ పరిశ్రమలకు కేంద్ర బిందువుగా ఎదిగిందని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ (భవిష్యత్తు నగరం) ప్రాజెక్ట్ గురించి పరిచయం చేస్తూ, ఈ ప్రాజెక్ట్ ద్వారా IT, హెల్త్ కేర్, ఫార్మాస్యూటికల్ పరిశ్రమల్లో అద్భుతమైన పెట్టుబడులు కల్పించుకోవచ్చని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడిదారుల ఆకర్షణ కేంద్రంగా తీర్చిదిద్దుతుందని తెలిపారు

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. ప్రకాష్ రెడ్డి, సాన్ ఫ్రాన్సిస్కో, కాలిఫోర్నియా కాన్సుల్ జనరల్ చిట్టిరెడ్డి శ్రీపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శంకరన్... అందరికీ ఆదర్శం

- విశ్రాంత స్పెషల్ చీఫ్ సెక్రటరీ రమేష్




**గుంటూరు, మహానాడు:**
ప్రభుత్వ యంత్రాంగం.. నిస్వార్థంగా పనిచేసిన దివంగత ఎస్ఆర్ శంకరన్ అడుగుజాడల్లో నడవాలని విశ్రాంత స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ పీవీ రమేష్ పేర్కొన్నారు. గుంటూరులోని జన చైతన్య వేదిక హాల్లో జరిగిన ఎస్ఆర్ శంకరన్ 14 వ వర్ధంతి సభకు రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సభకు జన చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. రమేష్ ప్రసంగిస్తూ శంకరన్ జీవితం సమాజానికి స్ఫూర్తిదాయకమ న్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో దళితులు, గిరిజనులు, పేదల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహనీయులు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లా రాజమోహన్, రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షుడు పి.రామచంద్రరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుకు వచ్చిన నాగార్జున

- వాంగ్మూలం నమోదు



**హైదరాబాద్,మహానాడు:**
హీరో అక్కినేని నాగార్జున, ఆయన భార్య అక్కినేని అమల, తనయుడు నాగచైతన్య, మేనకోడలు యార్లగడ్డ సుప్రియ తదితరులు నాంపల్లి కోర్టుకు వచ్చారు.

నాగచైతన్య-సమంత విడాకులపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల మీద నాగార్జున కోర్టులో పరువునష్టం దావా వేశారు. ఈ నేపథ్యంలో నాగార్జున స్టేట్‌మెంట్‌ను నాంపల్లి కోర్టు రికార్డ్ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 10కి వాయిదా వేసింది.

తన కుటుంబంతో పాటు నాగచైతన్య-సమంత విడాకుల అంశంపై మంత్రి సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారని కోర్టుకు నాగార్జున తెలిపారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలతో తమ కుటుంబ పరువు, మర్యాదలకు భంగం వాటిల్లిందని ఆయన వాంగ్మూలం ఇచ్చారు. రాజకీయ దురుద్దేశంతో ఈ వ్యాఖ్యలు చేశారని, అన్ని టీవీ ఛానళ్లలోనూ ఇది ప్రసారమైందని వెల్లడించారు. తమపై అసత్య ఆరోపణలు చేసిన మంత్రిపైక్రిమినల్ చర్యలు తీసుకోవాలని వాంగ్మూలం సందర్భంగా కోరారు.

మా కుటుంబం మొత్తం షాక్‌కు గురైంది: నాగ్ మేనకోడలు సుప్రియ వాంగ్మూలం

"బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వల్ల సమంత, నాగచైతన్య విడాకులు జరిగాయని మంత్రి కొండా సురేఖ అన్నారు. కేటీఆర్ వద్దకు సమంతను పంపించాలని అడిగితే దానికి సమంత ఒప్పుకోలేదని, అందుకే విడాకులు తీసుకుందని మంత్రి చెప్పారు. ఈ వ్యాఖ్యలతో మా కుటుంబం మొత్తం షాక్ కు గురైంది. మంత్రి వ్యాఖ్యలు కొన్ని టీవీ ఛానల్స్‌లో చూశా. మరుసటి రోజు వార్తాపత్రికల్లో వార్తలు వచ్చాయి. మంత్రి వ్యాఖ్యల కారణంగా మా కుటుంబం ఎంతో మనోవేదనకు గురైంది"అన్నారు.

## అడుసుమిల్లి కుటుంబ సభ్యులకు జగన్ పరామర్శ



**విజయవాడ,మహానాడు:**
ఇటీవల కన్నుమూసిన మాజీ ఎమ్మెల్యే అడుసు మిల్లి జయప్రకాష్ కుటుంబ సభ్యులను మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించారు.

విజయవాడ మొగల్రాజపురంలోని జయప్రకాష్ నివాసానికి వెళ్ళిన వైయస్ జగన్, ఆయన చిత్రపటానికి పూలు సమర్పించి, నివాళులర్పించారు. అడుసుమిల్లి కుటుంబ సభ్యులతోనూ ఆయన మాట్లాడారు.

మాజీ శాసనసభ్యుడిగా, రాజకీయ విశ్లేషకుడిగా జయప్రకాష్ తనదైన ముద్ర వేసు కున్నారని ఈ సందర్భంగా వైయస్ జగన్ స్మరించారు. జయప్రకాష్ కుమారుడు తిరుమలేష్‌తో పాటు, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సాను భూతిని తెలియజేసిన ఆయన, జయప్రకాష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# విహార యాత్రలో విషాదం!

### ఆంధ్రా న్యాయవాదుల బస్సుకు ప్రమాదం!
### రాజేంద్రప్రసాద్ భార్య జ్యోత్స్న మృతి

**విజయవాడ, మహానాడు:** విహార యాత్రకు వెళ్ళిన విజయవాడ న్యాయవాదుల బస్సుకు ప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో ఒకరుమృతి చెందగా, 11 మందికి గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఆంధ్రాలోని విజయవాడ నుంచి బార్ అసోసియేషన్ న్యాయవాదులు రెండు బస్సుల్లో అజ్‌మేర్ విహారయాత్రకు వెళ్లారు. మంగళవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ఆగివున్న ట్రక్కును న్యాయవాదుల బస్సు ఢీకొంది. ఈ ఘటనలో ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ భార్య జ్యోత్స్న అక్కడికక్కడే మృతి చెందారు. రాజేంద్రప్రసాద్ సహా 11 మందికి గాయాలయ్యాయి.

**చంద్రబాబు దిగ్భ్రాంతి : జ్యోత్స్న మృతికి సీఎం సంతాపం**

రాజస్థాన్‌లో విజయవాడ బార్ అసోసియేషన్ సభ్యులు రోడ్డు ప్రమాదానికి గురయ్యారన్న ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రముఖ న్యాయవాది రాజేంద్ర ప్రసాద్ భార్య జ్యోత్స్న మృతి చెందడంపై చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. మహిళలు, విద్యార్థినులను చైతన్యం పరిచేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించిన జ్యోత్స్న మృతి బాధాకరమన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించిన సీఎం... వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి బజన్ లాల్ శర్మతో ఫోన్ లో ముఖ్యమంత్రి మాట్లాడారు. బాధితులకు అవసరమైన సాయం అందించాలని కోరారు. అలాగే, న్యాయవాదులు తిరిగి ఇళ్ళకు రావడానికి అవసరమైన సహాయ సహకా రాలు అందించాలని చంద్రబాబు కోరారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని, అవసరమైన సాయం అందించాలని తన కార్యాలయ అధికారులకు కూడా సీఎం ఆదేశించారు.

**మంత్రి లోకేష్ సంతాపం**

మహిళా భద్రత, సాధికారత కోసం ఉద్యమించిన ప్రముఖ సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ భార్య గొల్లపల్లి జ్యోత్స్న మృతి చెందడం తీవ్రంగా కలచివేసిందని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. విహారయాత్ర విషాదయాత్రగా మారడం బాధాకరం... ఇదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాజేంద్ర ప్రసాద్, ఇతర న్యాయవాదులు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**స్త్రీల హక్కుల కోసం పోరాడిన గొప్ప మహిళ**



జ్యోత్స్న మృతి దిగ్భ్రాంతికి గురిచేసింది... ఆమె దశాబ్దకాలంగా జెండర్ ఈక్వాలిటీ, స్త్రీల హక్కులు వంటి వాటిపై అనేక కార్యక్రమాలు నిర్వహించారు... SAFE Step ahead for Equality అనే సంస్థ స్థాపించి విజయవాడలోని కళాశాలలో, పాఠశాలలలో అనేక కార్యక్రమాలు నిర్వహించారని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. ఈ కార్యక్రమాలలో నేను కూడా పాల్గొన్నాను. దసరా సెలవుల సందర్భంగా అనేకమంది లాయర్లు తోపాటు జోత్స్న, రాజేంద్రప్రసాద్ రాజస్థాన్ టూరుకు వెళ్ళి ప్రమాదాన్ని గురికావడం విచారకరం. ఆమె మృతికి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తున్నట్టు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# థాంక్యూ...థాంక్యూ...థాంక్యూ

- మనఃస్ఫూర్తిగా చెబుతున్నామా... ఆలోచించండి!


థాంక్యూ... చిన్న పదమే కానీ దాని ప్రయోజనాలు బోలెడు!

ఎవరైనా కాస్త సాయం చేయగానే మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతారు కొందరు. ఫార్మాలిటీ కోసం థాంక్యూ అంటారు మరికొందరు.

ఇంత చిన్న పనికి కూడా థాంక్స్ చెప్పాలా అనుకుని అసలు చెప్పరు ఇంకొందరు. కానీ ఎంత చిన్నదానికైనా థాంక్స్ చెప్పే తీరాలి. ఆ పదానికి అంత విలువుంది మరి. కృతజ్ఞతాభావన వ్యక్తులమధ్య అనుబంధాన్నీ నమ్మకాన్నీ పెంచుతుంది.

ఫీల్‌గుడ్ ఫ్యాక్టర్ని పెంచి, ఆ ఇద్దరినీ చూసిన మరికొందరు సైతం సాయం చేసేలా ప్రేరేపిస్తుందని పరిశోధనలూ చెబుతున్నాయి. కావాలంటే సోషల్‌మీడియాలో పెట్టే పోస్టులనే పరిశీలించండి. ఓ ఫొటో షేర్ చేయగానే కొందరే ముందు రియాక్ట్ అవుతారు.

వాళ్లకి థాంక్స్ చెప్పగానే మరికొందరు స్పందిస్తారు. అదే మీరు ఎవరికీ థాంక్స్ చెప్పకపోతే... మర్నాటి మీ పోస్టుకి స్పందన స్వల్పమే. కొన్నిసార్లు థాంక్ యూ నోట్ వల్ల ఊహించని లాభాలూ ఉంటాయి.




ఇప్పటిలా క్యాంపస్ రిక్రూట్‌మెంట్స్ లేని రోజులవి. చదువులో చాలా చురుకైన అమ్మాయి సంధ్య... చిన్నప్పటి నుంచీ తాను కలలు కన్న ఓ ప్రముఖ సంస్థలో మేనేజర్ పోస్టుకి అప్లై చేసింది. ఇంటర్వ్యూ బాగా చేసింది. ఉద్యోగం వస్తుందనుకుంది కానీ, వేరే అమ్మాయిని తీసుకున్నారని తెలిసింది.

తనకు రానందుకు బాధనిపించినా, ఆ పదవికి తనకు అర్హతలు ఉన్నాయని భావించి ఇంటర్వ్యూకి పిలిచినందుకు కంపెనీకి 'థాంక్ యూ' అని ఓ లెటర్ రాసి, అందమైన కవర్‌లో పెట్టి పోస్టు చేసింది. అది చూసి ఆ సంస్థ యాజమాన్యం ఆశ్చర్యపోవడమే కాదు, తిరిగి ఉత్తరం రాసింది.

'థాంక్స్ చెప్పాల్సిన అవసరం లేకున్నా మీరు స్పందించిన తీరు, నిజాయతీ మాకు నచ్చాయి. భవిష్యత్తులో ఏ అవకాశం ఉన్నా మిమ్మల్ని దృష్టిలో పెట్టుకుంటాం' అని.కొన్ని రోజులకు నిజంగానే ఆ కంపెనీలోనే మరో పోస్టుకు ఆమెకు అపాయింట్‌మెంట్ లెటర్ వచ్చింది. ఇదంతా కేవలం ఆమె రాసిన థాంక్‌యూ నోట్ ఫలితమే.

నిజానికి ఉద్యోగం రానప్పుడు చాలామంది ఏం చేస్తారు? అన్ని అర్హతలూ ఉన్నా తనకి ఉద్యోగం ఇవ్వలేదని కంపెనీ పట్ల అకారణ ద్వేషం పెంచుకుంటారు. నెగెటివ్‌గా మాట్లాడతారు. సంధ్య అలా చేయకపోగా ఆ సంస్థలో ఇంటర్వ్యూకి వెళ్లడమే గొప్పగా భావించింది. కంపెనీని, దాని నిర్ణయాన్ని గౌరవించింది. కృతజ్ఞత కనబరిచింది. లక్ష్యాన్ని చేరుకుంది.

మరి మనం అలా చేస్తున్నామా? జీవితాన్నిచ్చిన తల్లిదండ్రులకీ, పాఠాలు నేర్పిన గురువులకీ, అండగా ఉన్న స్నేహితులకీ, తోడుగా ఉన్న భాగస్వామికీ, జీవితంలో స్థిర పడేందుకూ ఎదగడానికీ కారణమైన సంస్థల యాజమాన్యానికీ, ఎప్పుడైనా మనఃస్ఫూర్తిగా థాంక్స్ చెబుతున్నామా... ఆలోచించండి!


**- రాళ్లపల్లి**

## తెల్ల బంగారం

ఎన్నో ఆశలను
ఎన్నో ఆశయాలను
బ్రతికించే
నల్లరేగడి తెల్లబంగారమా
నిన్నే నమ్ముకున్న నీ తండ్రి రైతన్న బ్రతుకు విలువ పెంచు.

సాలు సాలుకో గింజై
నూలుపోగుకో దారమై
దేహపు మానమును కప్పిపుచ్చే
కల్మషంలేని తెల్లబంగారమా
నిన్నే నమ్ముకుని కష్టపడుతున్న
మట్టిమనిషి మర్యాద పెంచు.

రైతన్న చెమటచుక్కను తాగి
కర్షకుడి కష్టపు నెత్తురును తాగి
రెండు ఆకులతో ఊగి



రెక్కల కష్టానికి ఖరీదు కట్టే పత్తి....
నువ్వుకాకు రైతు ప్రాణం తీసే మెత్తటి కత్తి.

ఖద్దరుకైనాజి
కరెన్సీ కైనా
భగవంతుడి పూజ దీపానికైనా
మూలాధారమైన ప్రత్తి
నీ మనుగడ కొనసాగని కలకాలం.

**- అభిరామ్**

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

6

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 09, అక్టోబర్ 2024 ||




## జులానాలో వినేశ్ పొగట్ విజయం

జులానా,మహానాడు:

ఆటల బిడ్డ, కుస్తీ రాణి, బంగారు పతకాల తల్లి వినేశ్ పొగట్.. గెలిచిందోచ్.

ఇక రాజకీయ క్రీడలో తన ప్రతాపం చూపటం ఖాయం. జులానా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా వినేశ్ పోటీ చేసింది. ఆమెకు 65,080 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి యోగేశ్ కుమార్ కు 59,065 ఓట్లు వచ్చాయి. దీంతో వినేశ్ పొగట్కు 6,015 ఓట్ల మెజారిటీతో విజయం సాధించింది.

## త్వరలో గ్రామబాట కార్యక్రమం: పెద్దిరెడ్డి

తిరుపతి,మహానాడు:

వైసీపీ ఆధ్వర్యంలో త్వరలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ బాట కార్యక్రమం చేపడతామని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయకులతో తిరుపతిలో ఆయన కీలక సమావేశం



నిర్వహించారు. పార్టీ కోసం శ్రమిస్తున్న వారికి పదవులు ఇస్తామని తెలిపారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపీ రెడ్డప్ప, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జ్ లు సమావేశానికి హాజరయ్యారు.

## చెరువుల్లో జలకళ

- ఎమ్మెల్యేకు చెరువు ఆయకట్టు పల్లె ప్రజల నీరాజనాలు
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు,మహానాడు:

పురపాలక పరిధిలోని ఎల్లంపల్లి.. శెట్టి వారిపల్లె, చిన్నయ్య గారి పల్లె తదితర గ్రామాల ప్రజల జీవనాధారం ఆ రెండు చెరువులే. ఆ రెండు చెరువులకు కృష్ణమ్మ కరుణ లేకుండా పోయింది.

మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు చెరువు కింది రైతాంగానికి, ప్రజలకు ఎలాగైనా కృష్ణమ్మ ను మీ చెరువుల వద్దకు రప్పిస్తా. మీ కళ్ళల్లో ఆనందం తెప్పిస్తా అన్న మాటలు 100 రోజుల కాలంలోనే ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నిజం చేసి.. ఆ రెండు చెరువులను కృష్ణమ్మ జలాలతో నింపారు. శెట్టి వారి పల్లె చెరువు నిండిపోవడం.. అలుగు ద్వారా కృష్ణమ్మ ప్రవహించి.. శ్రీ తిరుమలనాథుని పాదాల చెంతన ఉన్న చెరువును ముద్దాడింది. తన అందాలతో ఆ పల్లె జనాలకు ఆనంద బాష్పాలు రప్పించింది. ఇంకేముంది.. ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న





తమ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు ఆ ప్రాంత ప్రజల అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

ఇందులో భాగంగా మంగళవారం మైదుకూరు పురపాలక సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను ఎల్లంపల్లి, శెట్టి వారి పల్లి, చిన్నయ్య గారి పల్లె గ్రామ ప్రజలు తమ ఆనందాల మధ్య ఘనంగా సత్కరించారు.. అభినందనలు తెలియజేశారు. చెరువులకు కృష్ణన్ రప్పిస్తానని ఎన్నికల్లో ఇచ్చిన మాటను స్మరించుకున్న ఎమ్మెల్యే ఆనందంతో పులకించాడు. ఈ ప్రాంత ప్రజల ఆనందాన్ని చూసి మురిసిపోయాడు.

## జమ్మూ ప్రాంతంలో బీజేపీ విజయం చారిత్రాత్మకం

- కాంగ్రెస్ ముక్త జమ్మూను ప్రజలు మరొకసారి నిరూపించారు
- జమ్మూకశ్మీర్ ఎన్నికల ఫలితాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

జమ్మూ ప్రాంతంలో బీజేపీ విజయం చారిత్రాత్మకం. గతంలో కంటే ఎక్కువ సీట్లు మరియు ఓట్లు పొందాం. జమ్మూ ప్రజలు మాతో ఉన్నారని మరోసారి నిరూపితమైంది. కాంగ్రెస్ ముక్త జమ్మూకశ్మీర్ సాధనలో మేం విజయం సాధించాం. కేంద్ర పార్టీ నాయకత్వ మార్గదర్శనంలో.. జమ్మూ కశ్మీర్ రాష్ట్ర నాయకులు ఐకమత్యంతో అన్ని స్థాయిల్లో కష్టపడి పని చేశారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో గతంలో ఎప్పుడు కూడా సంపాదించనన్ని ఎక్కువ సీట్లలో, బీజేపీ పార్టీ ఈ ఎన్నికల్లో విజయం సాధించింది. ఇకపై జమ్మూకశ్మీర్ అభివృద్ధి కోసం ప్రజలతో కలిసి మరింత కష్టపడి పనిచేస్తాం.

ఎన్నికల ప్రచారంలో భాగంగా.. ప్రధానమంత్రి మోదీ ఆత్మ విశ్వాసాన్ని తగ్గించామని, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు ప్రజలే సరైన సమాధానం ఇచ్చారు. మోదీపై ప్రజలకున్న విశ్వాసమేంటో.. జమ్మూకశ్మీర్, హరియాణా ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి.

ప్రజలు చూపించిన విశ్వాసంతోనే.. జమ్మూ ప్రాంతంలోని 43






అసెంబ్లీ స్థానాల్లో.. బీజేపీ 29 స్థానాలు గెలుచుకుంది. ఈ ప్రాంతంలో కాంగ్రెస్ కేవలం ఒక్క సీటు మాత్రమే గెలిచింది. కాంగ్రెస్ ముక్త జమ్మూను ప్రజలు ఈ ఎన్నికల ద్వారా మరొకసారి నిరూపించారు.









## టీడీపీకి జై కొట్టే నేతలపై అక్రమ కేసులు!

- పోలీస్ స్టేషన్‌ల చుట్టు తిప్పుతూ వేధింపులు
- బయట పడుతున్న గత ప్రభుత్వ రీ సర్వే మోసాలు
- భూ కబ్జాలపై అధిక ఫిర్యాదులు
- సీఎంఆర్ఎఫ్, ఇతర అర్థిక సాయం కోసం వినతులు
- పలువురికి మాజీ మంత్రి ఆర్థిక సాయం

మంగళగిరి, మహానాడు:

తాము తెలుగుదేశం పార్టీ(టీడీపీ)కి అనుకూలంగా ఉన్నామని తమపై ఓ మహిళతో అక్రమ కేసులు పెట్టించి పోలీసు స్టేషన్ లకు తిప్పి వైసీపీ పాలనలో దారుణంగా కొట్టారని... కోర్టుకు వెళితే అక్రమ కేసులని తేలడంతో వాటిని కొట్టేశారని.. తాను ఒక సామాన్య రైతునని.. తనపై రౌడీషీట్ పెట్టి.. వారం వారం పోలీసు స్టేషన్‌కు పిలిచి ఇబ్బంది పెడు తున్నారని. తనపై పెట్టిన అక్రమ రౌడీ షీట్ ను తొలగించి తనకు మానసిక వేదనను తొలగించాలని.. లేదంటే తనకు చావే శరణ్యమని.. క్రోసూరు మండలం బయ్యవరం గ్రామానికి చెందిన పూజల కోటేశ్వరరావు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. ఇక్కడి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజా వినతుల



స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. పలువురు నేతలను కలిసి అర్జీని ఇచ్చి అభ్యర్థించారు. అర్జీ స్వీకరించిన మాజీ మంత్రులు పల్లె రఘునాథ్ రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అతనికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి భరోసా కల్పించారు. అర్జీ దారుల నుండి వినతులు స్వీకరించారు. పలువురి అధికారులతో ఫోన్లలో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

- సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలం టీడీపీ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అంచుల నరసింహరావు.. నేతలకు విజ్ఞప్తి చేస్తూ.. వైసీపీ మాజీ మంత్రి అంబటి అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ.. పార్టీ కార్యక్రమాలను చేస్తున్నందుకు తన భార్య, కొడుకు తనపై అక్రమ కేసులు పెట్టా రని.. దాంతో అమెరికా వెళ్లాల్సిన తన కొడుకు భవిష్యత్ ఆగి పోయిందని.. ఛార్జ్‌షీట్ వేయని కేసులు తొలగించేందుకు సంత కాలు పెట్టకుండా పోలీసులు తిప్పుతున్నారని నేతల ముందు ఆవేదన వ్యక్తం చేశారు.
- టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీలో ఉండి పార్టీకోసం పనిచేసిన వారిని కాదని.. తమ సొంత మండలంలో తమకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వైసీపీ వారిని తన వర్గంగా ఏర్పాటు చేసుకుని టీడీపీ పార్టీని రెండు వర్గాలుగా చీల్చి అటు పార్టీకి ఇటు తమకు స్థానిక ఎమ్మెల్యే తీవ్ర అన్యాయం చేస్తున్నారని.. కావలి నియోజకవర్గం దగదర్తి మండలానికి చెందిన పలువురు టీడీపీ నేతలు గ్రీవెన్స్‌లో నేతల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిస్థితులను గమనించి పార్టీ కోసం పనిచేసిన వారికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు.
- గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే వలన తన భూమి 3 ఎకరాలు ఉండాల్సింది. 2.68 సెంట్లుగా చూపిస్తోందని అన్యాయంగా ఇతరుల పేరుమీదకు భూమిని ఎక్కించారని.. తనకు న్యాయం చేయాలని ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం భీమవరప్పాడు గ్రామానికి చెందిన లాకా జయప్రకాస్ గ్రీవెన్స్ లో నేతలను కలిసి విజ్ఞప్తి చేశారు.
- కడప జిల్లా కొండాపురం మండలం వెంకయ్య కాల్వ గ్రామంలోని హరిజనవాడలో ఉండే గుళ్లోళ్ల సాయి శ్రీ తండ్రి విజ్ఞప్తి చేస్తూ.. తన



బిడ్డ బీటెక్ లో 830 కిపైనా మార్కులు సాధించి ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యిందని.. కరోనా సమయంలో పడిన విద్యాదీవెన డబ్బులు తన భార్యకు ఆరోగ్య ఖర్చుల కోసం వాడుకోవడం వలన చదువు ముగిసినా కూతరు ఫీజు కట్టలేకపోయానని.. దాంతో ఇడుపులపాయలోని ట్రిపుల్ ఐటీలో ఉన్న తన కూతురు సర్టిఫికేట్స్ ఇవ్వకపోవడంతో తన కూతురుకు వచ్చిన జాబ్ అవకాశం దూరం అయ్యిందని.. దయచేసి తన కూతురికి సర్టిఫికేట్లు ఇచ్చి న్యాయం చేయాలని నేతల ముందు కన్నీటి పర్యంతం అయ్యారు. వెంటనే మాజీ మంత్రులు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించి విద్యార్థినికి సాయం చేయాలని కోరారు.
- తన పాపకు రెండు కిడ్నీలు పనిచేయడంలేదని.. కూలీ నాలి చేసుకుని బతికే తమకు పాప కిడ్నీ ఆపరేషన్ కు రూ. 10 లక్షలు ఖర్చు పెట్టే స్తోమత లేదని.. గత ప్రభుత్వంలో పాప ఆరోగ్యం కోసం ఎన్ని అర్జీలు పెట్టుకున్నా ఎవరూ పట్టించుకోలేదని.. కిడ్నీ ఆపరేషన్ వెంటనే చేయకుంటే పాప ప్రాణాలకు ముప్పు ఉందని.. దాంతో పాప అమ్మమ్మ కిడ్నీ ఇచ్చేందుకు ముందుకు వచ్చారని.. ఆపరేషన్ కు సాయం చేసి ఆదుకోవాలని బాపట్ల జిల్లా చుండూరు మండలం దుండిపాలెం గ్రామానికి చెందిన శివబ్రహ్మేశ్వరి నేతల ముందు ఆవేదన వ్యక్తం చేశారు.
- తన అన్నావదినలు ఇద్దరు కరోనా సమయంలో మృత్యువాత పడ్డారని.. వారికి మూగ చెవుడు కలిగిన 15 సంవత్సరాల పాప ఉందని.. తన అన్న వదినెల నుండి పాపకు రావాల్సిన భూమిని రమణారెడ్డి అనే వ్యక్తి ఆక్రమించి ఇబ్బంది పెడుతున్నారని.. పాపకు ఆ కొద్దిపాటి స్థలమే ఆస్తి అని ఆక్రమణదారుడి నుండి భూమిని విడిపించి పాపకు న్యాయం చేయాలని నెల్లూరు జిల్లా ఇందుకూరి పేట మండలం జెజె పేట గ్రామానికి చెందిన పీలం రవీంద్ర వేడుకున్నారు.
- ప్రభుత్వ పాఠశాలల్లో నియమించబోవు కంప్యూటర్ ఆపరేటర్స్, కంప్యూటర్ టీచర్స్‌కు గతంలో పనిచేసిన కంప్యూటర్ ఉపాధ్యాయు



లైన తమకు వయస్సుతో సంబంధం లేకుండా విద్యార్హతను బట్టి ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని కంప్యూటర్ టీచర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంటి శేఖర్ తదితరులు నేతలకు అభ్యర్థించారు.

- విద్యుత్ సర్కిల్ ఆఫీసు గుంటూరులో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి విడతలవారీగా తన దగ్గర నుండి రూ. 6,50,000 ల నగదు తీసుకుని తనను మంద కిషోర్ అనే వ్యక్తి మోసం చేశారని.. తనపై చ్యలు తీసుకుని డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నారు.
- ఇసుక కొరత, నిర్మాణ వ్యయం, పెట్టుబడులు పెరిగి ఇబ్బందులు పడుతున్న సమయంలో టీడీఆర్ బాండ్లు పూర్వం కొన్నవారికి న్యాయం చేసి.. నిర్మాణ అనుమతులను సలుభతరం చేసి నిర్మాణ రంగం ఊపందుకునేలా చూడాలని సివిల్ ఇంజనీర్ ఆదర్స్ గ్రీవెన్స్ లో నేతలను కలిసి విజ్ఞప్తి చేశారు.
- గత ప్రభుత్వం రీ సర్వే పేరిటన 8.11 సెంట్లు ఉండాల్సిన భూమిని 7.70 సెంట్లుగా మార్చి పాస్ పుస్తకాలు తీసుకోమంటున్నారని.. దానికి తాము అంగీకరించలేదని.. దయ చేసి 8.11 సెంట్లుగా చూపించి పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని విజయవాడకు చెందిన డాక్టర్ సాయి ప్రమోద్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.
- ఇంటి నిర్మాణం పూర్తి చేసి స్వాధీనం చేస్తామని నమ్మించి తన వద్ద నుండి రూ. 45 లక్షలు తీసుకుని ఇచ్చిన అగ్రిమెంట్ ప్రకారం పూర్తి చేయకుండా సంవత్సరాల తరబడి కాలయాపన చేస్తున్నారని.. ఆఫీసుకు వెళ్లి అడిగితే కుంటి సాకులు చెబుతున్నారని, తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పీవీ కాలనీకి చెందిన అడుసుమిల్లి గోపాల కృష్ణకుమార్ అనే వ్యక్తి విజయవాడకు చెందిన మాచినేని కోటేశ్వరరావుపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.
- ధర్మవరానికి చెందిన రంగం ఆంజనేయులు విజ్ఞప్తి చేస్తూ.. చేనేత మగ్గాలు నేస్తూ.. వర్తక వ్యాపారం చేస్తున్న తన నుండి విజయవాడ కృష్ణలంకలో ఉండే కె.సీత, ఆమె కొడుకు నరేంద్రలు రూ. 24,70,000 ల విలువైన పట్టు చీరలు తీసుకుని నగదు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని గ్రీవెన్స్‌లో బాధితులు నేతల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. నగదు ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నారు.
- రికార్డులు తారుమారు చేసి వైసీపీ నేతలు మద్దాల సుబ్బారావు, అతని కుమారుడు నాగేశ్వరరావుల అనుచరులు పొలాన్ని కబ్జా చేసి పొలంలోకి వెళ్లనివ్వడంలేదని.. కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పట్టించుకోలేదని.. తమకు న్యాయం చేసి ఆదుకోవాలని నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం పొంగూరుకు చెందిన మాదాల పెంచ లయ్య విజ్ఞప్తి చేశారు.
- పింఛన్‌లు, సీఎంఆర్ఎఫ్ సాయం, ఆర్థిక సాయం, వరద బాధిత సాయంతో పాటు పలువురు వివిధ సమస్యలపై గ్రీవెన్స్‌లో నేతలను కలిసి అర్జీలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.









జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 09, అక్టోబర్ 2024 ||



జనసేన పార్టీ జిల్లా కార్యాలయానికి మంత్రి నాదెండ్ల మనోహర్ జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం విచ్చేశారు. జిల్లాలోని నాయకులు, వీర మహిళలు, కార్యకర్తల సమావేశంలో పాల్గొని పార్టీ భవిష్యత్ కార్యాచరణ నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు చిల్లపల్లి శ్రీనివాసరావు, మాజీ శాసన సభ్యుడు కిలారి రోశయ్య, నరసరావుపేట సమన్వయకర్త జిలాని, బోని పార్వతి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



ఒంగోలు నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ నందు ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రమాద బీమా పాలసీ పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు

## బాలికపై అఘాయిత్యం అమానుషం

◆ **ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆవేదన**

**అమరావతి, మహానాడు:** పిఠాపురం పట్టణానికి చెందిన బాలికపై మాధవపురం చెత్త డంపింగ్ వద్ద సోమవారం సాయంత్రం అఘాయిత్యం జరిగిందని తెలిసి చాలా బాధ కలిగింది. ఆ సమయంలో అప్రమత్తమైన స్థానికులు నిందితుణ్ణి పట్టుకుని పోలీసులకు అప్పగించడంతో ఈ అఘాయిత్యం వెలుగులోకి వచ్చిందని, లేనిపక్షంలో నిందితుడు తప్పించుకోడానికి ఆస్కారం కలిగేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ అమానుష చర్యను సభ్యసమాజంలోని ప్రతి ఒక్కరు ఖండించాలి. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలి.



ఈ దుస్సంఘటన గురించి తెలిసిన వెంటనే ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న బాలికను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అధికారులను ఆదేశించాను. ప్రభుత్వపరంగా అన్ని విధాలా బాధితురాలిని, వారి కుటుంబ సభ్యులకు సహాయ సహకారాలు అందచేస్తాం. నిందితునికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాం. ఇటువంటి ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి. స్థానిక జనసేన నాయకులను కూడా ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి, సహాయం అందించాలని కోరామని ఆయన పేర్కొన్నారు.



బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న అనంతరం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజనకు జ్ఞాపిక అందిస్తున్న ఆలయ అధికారి



అంతర్జాతీయ దివ్యాంగ క్రీడాకారుడు అర్షద్‌ను సత్కరించిన మంత్రి ఫరూక్



పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణతో టిడ్కో ఎండీ బి.సునీల్ కుమార్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. టిడ్కో ఎండీ గా బాధ్యతలు స్వీకరణ తర్వాత మంత్రి నారాయణతో మర్యాదపూర్వకంగా కలిశారు. టిడ్కో ఇళ్ల నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పనపై ఇరువురి మధ్య చర్చ జరిగింది.

## ఎమ్మెల్సీగా 'ఆలపాటి'ని గెలిపిస్తాం

● **ప్రతినబూనిన కూటమి నేతలు**

**పెడన, మహానాడు:** కృష్ణ-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ శాసన మండలి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించు కుంటామని కూటమి నాయకులు ప్రతినబూనారు. ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మంగళవారం పెడన పట్నంలోని టీడీపీ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా కూటమి నాయకులతో సమావేశం జరిగింది. కాగిత కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ తెనాలిలో టీడీపీ టికెట్ ను త్యాగం చేసిన రాజేంద్రప్రసాద్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాసు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలను గెలిపించుకొని జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పారని ఈసారి రాజేంద్ర ప్రసాద్‌ను గెలిపించాలన్నారు. ఓటర్ల నమోదుకు సచివాలయ ఉద్యోగులకు ఉపయోగించుకోవాలని కోరారు. 2021 అక్టోబర్ నాటికి గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు ఓటర్లుగా అర్హులని తెలిపారు. శాసనమండలి సభ్యుడు పరుచూరి అశోక్ బాబు



మాట్లాడుతూ ప్రస్తుతం కౌన్సిల్లో కూటమికి మెజారిటీ అవసరం ఎంతైనా ఉందన్నారు. మరో రెండు రోజుల్లో కూటమి అభ్యర్థిగా ఆలపాటిని అధికారికంగా ప్రకటించనున్నట్టు తెలిపారు.

ఈ సమావేశంలో కూటమి నాయకులు బిజెపి సమన్వయకర్త పుప్పాల రామాంజనేయులు, జనసేన సమన్వయకర్త పంచకర్ల సురేష్ బాబు అబ్దుల్ ఖయ్యుమ్(హన్ను), యక్కల శ్యామలయ్య కాసగాని శ్రీనివాసరావు, కట్ట సతీష్ కూనపరెడ్డి, వీరబాబు వరుదు రామకృష్ణ, కూనపరెడ్డి రంగయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## బుడమేరు వరదలకు కారణం జగన్ కాదా?

● **విలేఖర్ల సమావేశంలో టీడీపీ ఎమ్మెల్యేల సూటిప్రశ్న**

**విజయవాడ, విజయవాడ:**
కూటమి ప్రభుత్వం వరద బాధితులకు, రైతులకు పరిహారాన్ని శరవేగంతో వారి ఖాతాల్లో జమ అయ్యేలా చేసిందని, పరిహారంపై వైఎస్సార్‌సీపీ కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని, జగన్‌లా ఉత్తుత్తి బటన్ నొక్కలేదని విజయవాడ ఆటోనగర్‌లోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఎమ్మెల్యేలు వసంత కృష్ణప్రసాద్, గద్దె రామమోహన్, బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావులు అన్నారు.

వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ గతంలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రభుత్వం తరపున ఇచ్చే సాయం బాధితులకు అందడానికి నెలల తరబడి సమయం పట్టేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవతో వరద బాధితులకు శరవేగంగా పరిహారం అందిందని గుర్తు చేశారు.

బుడమేరు వరదలకు కారణం జగన్ మోహన్‌రెడ్డి కాదా? అని ప్రశ్నించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన పరిహారానికి బాధితులంతా సంతోషం వ్యక్తం చేస్తుంటే జగన్‌రెడ్డి మాత్రమే కుట్ర రాజకీయాలకు తెరలేపుతుందన్నారు. విజయవాడకు వరదలు వచ్చింది ఆగస్టు 30, పరిహారం సెప్టెంబర్ 17న.. 98శాతం అంటే 2,72,000 కుటుంబాలకు పరిహారం నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమచేశామన్నారు. వర్షాలకు రాష్ట్రంలో 6,800 కోట్ల మేర ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులకు భారీగా నష్టం జరిగిందని, చంద్రబాబు ఇంటికి కూడా వెళ్లకుండా 11రోజుల పాటు కలెక్టరేట్‌లోనే ఉంటూ ప్రతి ఒక్కరికీ సాయమందేలా చూశారని కొనియాడారు.

ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కృష్ణానదికి 8సార్లు వరద వచ్చింది, ఆ రోజు సీఎంగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి ఏ ఒక్కసారిగా కూడా వచ్చి పరామర్శించలేదు, అంతేకాదు నష్టపోయిన ఏ వ్యక్తికి డబ్బులిచ్చే కార్యక్రమం కూడా చేయలేదని విమర్శించారు. ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తు ఊహించేలా ఉండదు... ఒక్క రాత్రి కురిసిన వర్షంతోనే నాడు విజయవాడ నగరాన్ని వరదలు ముంచెత్తాయి. గతంలో కూడా హుదూద్ తుపాను సందర్భంగా చంద్రబాబు విశాఖ వెళ్లి బస్సులో అక్కడే వుండి పూర్వస్థితికి తెచ్చారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ నేను వరదల్లో ఫుడ్ కమిటీ మెంబర్‌గా ఉన్నాను.. వరద ప్రభావిత కుటుంబాలకు సాయం చేయడానికి దాతలు ముందుకొచ్చారు. కానీ జగన్‌మోహన్‌రెడ్డితో సహా వైఎస్సార్‌సీపీ తరపున పోటీచేసిన ఏ ఒక్కరూ సాయం చేయడానికి ముందుకు రాని పరిస్థితి.

మీ సాక్షి పత్రికలో అధికార పక్షం బాగా చేసిందని రాయలేకే ఇలా ముంపులో 534 కోట్లు బొక్కేశారని రాసి ప్రజల్ని పక్కదోవ పట్టించాలని చూస్తున్నారని విమర్శించారు.

## ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డికి బాల్ తగిలి కాలు విరిగింది...

◆ **ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి విమర్శ**

**జమ్మలమడుగు, మహానాడు:** నేను వేసిన బాల్ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డికి తగిలి కాలు విరిగింది. ఆయన మాట్లాడిన మాటలకు నేను ఎక్కువగానే మాట్లాడగలను. సంస్కారం అడ్డు వస్తోందని ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి అన్నారు.

ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇంకా ఏమన్నారంటే.. భయపెట్టి ఆయన రాజ్యాంగం అమలు చేస్తున్నారు. ఆదినారాయణ రెడ్డికి లోపల అంతా ఫ్యాక్షన్ బుద్ధి. జమ్మలమడుగు ఎమ్మెల్యేగా ఇలాంటి వ్యక్తిని ఎన్నుకున్నారా అని రాష్ట్రం మొత్తం అనుకుం టోంది. అడ్డంగా నరేకేస్తా అని అంటే.. ఇంట్లో కూర్చుకోవడానికి నేను అమాయకపు ఓటర్ ని కాదు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తాటాకు చప్పుళ్ళకు భయపడే పరిస్థితి లేదు. వైస్సార్ కుటుంబం పుణ్యం మీద గెలిచిన వ్యక్తివి నువ్వు.

దొడ్డిదారిన టిడిపి పార్టీలోకి చేరావు. జగన్మోహన్ రెడ్డి సీఎం అయితేనే ఎక్కడ పారపోయావో తెలియదు... రాష్ట్రం విడిచిపెట్టి పోయావు. చేతకానీ రాజకీయాలు చేసే వ్యక్తి ఆదినారాయణ రెడ్డి. బ్యాటింగ్ చేసిన భూపేష్ రెడ్డి పక్కకి పోయి, ఆదినారాయణ రెడ్డి దొడ్డిదారిన వచ్చాడు. నీ స్వార్థం కోసం ఎవరినైనా బలి చేస్తావా? నన్ను కొట్టేదానికి నువ్వు కాదు కదా నీ తరం కూడా కాదు. జమ్మలమడుగు ఫ్యాక్షన్ వద్దు అని కోరుతున్న, నేను ఎప్పుడు



ఫ్యాక్షన్ ను ఎంకరేజ్ చేయలేదు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే వరకు, నీకు లెక్కే చేయను నేను. ప్రజల పక్షాన ధైర్యంగా ప్రశ్నిస్తా... ప్రజలకు అండగా ఉంటా... ఇష్టానుసారంగా మాట్లాడితే మాత్రం ఎక్కడ తగ్గేదే లేదు.

## హర్యానాలో మూడోసారి విజయం గొప్ప విషయమే..

◆ **బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు**

**విజయవాడ, మహానాడు:** హర్యానాలో మూడోసారి విజయం సాధించటం అంటే మాములు విషయం కాదు. భిన్నమైన పాలన చేయటం బీజేపీకే సాధ్యం అయ్యింది. మహారాష్ట్ర, జార?ండ్ లలో ఇదే విజయాన్ని కైవసం చేసుకుంటాం. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలనే గెలుపునకు బాటలు వేసిందని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు అన్నారు. ఇక్కడి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన వారధి కార్యక్రమంలో ఆయన



పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఏమన్నారంటే...

ప్రేరేపిత ఉద్యమాలు హర్యానా ప్రజల్లో మోదీ ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని తగ్గించలేకపోయాయి. మోదీ ప్రభుత్వం ప్రజా శ్రేయస్సుకు చేస్తున్న పనులను హర్యానా ప్రజలు గుర్తించారు. ఉద్వేగం, ఉద్రిక్తతలకు తావు లేకుండా ఉన్నతంగా ఆలోచించి హర్యానా ప్రజలు తీర్పు నిచ్చారు. ఇక జమ్మూ - కాశ్మీర్ లో ఉగ్రవాదాన్ని నిర్మూలించే లక్ష్యంతో, కాశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలను నిలువరించగలిగాం. సురక్షితమైన పర్యాటక ప్రాంతంగా కాశ్మీర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో విజయం సాధించాం. ఆంక్షలు లేని పరిస్థితిని నిర్మాణం చేసి త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడిచి విజయం సాధించాం. సైన్యానికి విశేష అధికారాలను కల్పించి భద్రత విషయంలో కాశ్మీర్ లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాం. ఉగ్రవాదాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించి త్వరలోనే అధికారం చేపడతాం.

### సమస్యల పరిష్కారానికి 'వారధి'

ప్రజల సమస్యలు పరిష్కారం కోసం వారధి ఒక చక్కని కార్యక్రమం. అన్ని వర్గాల ప్రజలు ఈ వారధిని సద్వినియోగం చేసుకుంటున్నారని సోము వీర్రాజు అన్నారు. సమస్యలను సంబంధిత శాఖలకు పంపి పరిష్కారం చూపేలా చేస్తున్నాం. దేశంలో మోడీ పాలనని





అప్రతిష్ఠ పాలు చేసేందుకు హర్యానా నుండి కాంగ్రెస్ విస్తృతంగా పనిచేసింది. రైతుల పోరాటంలో విషయంలో ... పొగాకు విషయంలో కూడా కాంగ్రెస్ రాజకీయాలు చేసింది. ఎన్ని అవకాశాలు ఉంటే అన్ని అవకాశాలు వినియోగించుకుని కాంగ్రెస్ చేసిన రాజకీయాన్ని హర్యానా ప్రజలు తిప్పికొట్టారు. ఈ విజయం భారతదేశంలో అభివృద్ధికి బాటలు వేసిందన్నారు.

అనంతరం పార్టీ కార్యాలయలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. హర్యానా గెలుపుతో మిఠాయిలు పంచారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఇన్‌చార్జి శివా మకుటం, అబ్బూరి శ్రీరాం, పీయూష్ దేశాయ్, సూర్య తేజ, గాజుల వెంకయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు. నేడు హర్యానా... రేపు మహారాష్ట్ర, జారండ్ అంటూ చేసిన నినాదాలు మిన్నంటాయి.



హర్యానా గెలుపును ఆస్వాదిస్తూ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయచౌదరి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజుకి స్వీట్ తినిపించిన దృశ్యం



విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 18వ డివిజన్లో కరెంట్ ఆఫీస్ మెయిన్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మంగళవారం ఉదయం పర్యటించారు.



పద్మావతిపురం నివాసంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన వైస్సార్సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, కారుమూరి వెంకట నాగేశ్వర రావు.



ఆర్ & బి మరియు ఆర్ డబ్లూ ఎస్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు



వరదల కారణంగా పెనుగంచిప్రోలు మంచినీటి పైపులైను దెబ్బతిన్నది. దాని మరమ్మత్తు పనులను మంగళవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సాధ్యమైనంత తొందరగా మరమ్మత్తు పనులు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అధికారులకు ఆదేశించారు.



**హైదరాబాద్:** సెక్రటేరియట్‌లో వ్యవసాయ, చేనేత అనుబంధ కార్పోరేషన్‌ల చైర్మన్‌లతో మరియు ఎండీలతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష. కార్పోరేషన్ల ఆర్థిక పరిపుష్టితో పాటు, కార్యక్రమాల విస్తరణకు దిశానిర్దేశం చేసిన మంత్రి తుమ్మల. ఈ సందర్భంగా వేర్ హౌస్ కార్పోరేషన్ కార్యక్రమాలన్నింటిని డిజటైలేషన్ చేసే సాఫ్ట్‌వేర్‌ను ఆరంభించిన మంత్రి.



జనం గుండె చప్పుడు

# మహానాడు

8

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 09, అక్టోబర్ 2024 ||





కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామితో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సీఎం అధికారిక నివాసానికి వచ్చిన కేంద్రమంత్రి సెయిల్‌తో విశాఖ స్టీల్‌ప్లాంట్ విలీనంపై కీలక చర్చలు జరిపారు. ఈ భేటీలో ఎంపీలు, ప్రముఖులు పాల్గొన్నారు.

## ఐసీఐసీఐ బ్యాంకు కుంభకోణంలో ప్రతి బాధితుడికి న్యాయం జరగాలి

**- ఎమ్మెల్యే ప్రత్తిపాటి**



చిలకలూరిపేట, మహానాడు: ఐసీఐసీఐ బ్యాంకు కుంభకోణంలో నష్టపోయిన ప్రతిఒక్క బాధితుడికి న్యాయం జరగాలని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు. మాజీ మేనేజర్, గోల్డ్ అప్రైజర్ కలిసి కోట్లాది రూపాయలకు మోసం చేస్తుంటే బ్యాంకు యంత్రాంగం కళ్లు మూసుకుందా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదట చిలకలూరిపేట అనుకుంటే నరసరావుపేటలోనూ ఇదే తరహా మోసం వెలుగుచూడడం, అదే మేనేజర్ విజయవాడలోనూ పనిచేయడంతో అక్కడ ఇంకా ఏం చేసి ఉంటారనే అనుమానలు కలుగుతున్నాయన్నారు.

ఈ మేరకు ఎమ్మెల్యే మంగళవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటిదొంగలే కోట్లు కొల్లగొట్టిన ఈ కేసులో సీబీఐ విచారణ కూడా జరిపించాల్సిన అవసరం ఉందన్నారు.

బ్యాంకులో మాయం అయిన బంగారం, ఫిక్స్‌డ్ డిపాజిట్లకు సంబంధించి ప్రతి పైసా ఖాతాదారులకు తిరిగివ్వాలని స్పష్టం చేశారు. అందుకు సంబంధించి నిర్దుష్టమైన హామీ ఇవ్వడంతో పాటు, నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు.

అసలు ఇంతపెద్దమొత్తంలో మోసం జరిగే వరకు బ్యాంకు ఉన్నతాధికారుల పసిగట్టకుండా ఉండడం విచారకరం అన్నారు.



## విధుల పట్ల అలసత్యం వహిస్తే వేటు

**- ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు**

నరసరావుపేట, మహానాడు: పట్టణంలో ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. స్థానిక మల్లమ్మ సెంటర్, స్టేషన్ రోడ్డు, సత్తెనపల్లి రోడ్డు, రావిపాడు నుండి ప్రధాన రహదారులు వెంబడి పారిశుధ్యాన్ని పరిశీలించారు. మురికి నీరు చెత్తాచెదార్థం పేరుకుపోవడాన్ని చూసి అసహనం వ్యక్తం చేశారు. కాలినడకన పలు సచివాలయాలకి చేరుకొని సిబ్బందితో మాట్లాడారు. వారి విధుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ రాజకీయాలను పక్కనపెట్టి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పట్టణ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

నరసరావుపేట పట్టణాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వివరించారు.

అధికారులు ఇంకా వైసీపీ ప్రభుత్వంలో ఉన్నట్టే వ్యవహరిస్తున్నారని ఇకపైన మాటలు ఉండవని చర్యలు చేపడతామని హెచ్చరించారు. ప్రజల అవసరాలు తీర్చేందుకే ఉద్యోగాలు చేస్తున్నట్టు ఉద్యోగస్తులు గుర్తించుకోవాలని తెలిపారు. మరోసారి పరిశీలనకు వస్తానని పారిశుధ్యం ఇలాగే ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రతి హామీ అమలుకు ప్రభుత్వం కృషి

**'ప్రజాదర్బార్'లో ఎమ్మెల్యే కన్నా**

సత్తెనపల్లి, మహానాడు: రాష్ట్ర ప్రజల కోసం కూటమి ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని, వినతులు స్వీకరించారు. పట్టణంలోని 24వ వార్డులో జరిగిన ఈ



కార్యక్రమంలో ఆయన ఏమన్నారంటే.. ఇచ్చిన ప్రతి హామీ అమలుచేసేందుకు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. అందరి క్షేమం కోరే మనసున్న మంచి ప్రభుత్వం మాది. ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడవద్దు. పట్టణంలో వివిధ సమస్యలతో బాధపడుతున్న వారు కన్నాని కలిసి తమ సమస్యలు విన్నవించారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.



## రాష్ట్రాభివృద్ధిలో 'గుంటూరు' పాత్ర కీలకం

**- మంత్రి నాదెండ్ల మనోహర్**

గుంటూరు, మహానాడు: స్వర్ణాంధ్ర ఏ2047 ప్రణాళికా రూపొందించడం కోసం స్టేక్ హోల్డర్స్‌తో మంగళవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాల్‌లో సమీక్షా సమావేశం జరిగింది. అనంతరం రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ, గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్, గళ్ళా మాధవి, సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, అసిస్టెంట్ కలెక్టర్ పోవర్ స్వప్నిల్ జగన్నాథ్‌లతో కలిసి విలేకరులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర @2047 ప్రణాళికా రూపకల్పన కోసం వివిధ జిల్లాలనుండి ప్రజలను సమీకరించి సూచనలు తీసుకున్నారని, ప్రధానంగా గుంటూరు జిల్లా రాబోయే రోజుల్లో అద్భుతమైన పాత్ర పోషించనున్నదని తెలిపారు. జిల్లాలోనే అమరావతి రాజధాని ఏర్పాటు చేయనున్నట్టు, దానికి సంబంధించిన ఇన్ఫ్రాస్టేక్చర్ ప్లాన్ ఏ విధంగా ఈ ప్రాంతంలో సర్వీస్ సెక్టార్ ను వేగవంతంగా తీసుకువెళ్లడం, ఏ విధంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఏ విధంగా విద్యావకాశాలను మరింత సాంకేతికంగా పది మందికి అందుబాటులో ఉండే విధంగా స్కిల్ డెవెలప్మెంట్ సెంటర్ ను ఏ విధంగా సిద్ధం చేయాలనే దానిపై చాలా లోతుగా చర్చించినట్టు తెలిపారు. అమరావతి క్యాపిటల్ రీజియన్ గా మారుతుంది కాబట్టి ఔటర్ రింగ్ రోడ్డును విస్తరించి గుంటూరు మహా నగరాన్ని ఇతర నగరాలకు అనుసంధానిస్తామన్నారు. అందుకు కలిసికట్టుగా ప్రజలను కలుపుకొని మంచి పరిపాలన అందించే దిశగా ప్రణాళికను రూపొందిస్తామన్నారు.

# వరద సాయంపై జగన్ ముఠా అబద్ధపు ప్రచారాలు!

- సీఎం చంద్రబాబు కలెక్టరేట్‌లోనే ఉండి శ్రమించారు
- బాధితులకు రూ. 139.75 కోట్ల వరద సాయం పంపిణీ
- సివిల్ సప్లయిస్ ద్వారా ఆదనంగా 63.60 కోట్ల విలువైన బియ్యం, సరుకుల పంపిణీ
- మొత్తంగా కలిపి రాష్ట్ర ప్రభుత్వం 203. 3 కోట్లు వరద సాయంగా వ్యయం
- ఈ వాస్తవాలు చూడని జగన్ రోతపత్రిక
- వరదసాయం పేరుతో 534 కోట్లు మింగేశారంటూ తప్పడు రాతలు
- కోటి 14 లక్షల భోజన ప్యాకెట్లకు 54.5 కోట్లు ఖర్చు చేస్తే రూ.368 కోట్లు అవినీతి చేశారని రోత రాతలు
- మంచినీళ్ల బాటిళ్లకు మొత్తంగా ఖర్చు పెట్టింది కేవలం రూ.11 కోట్ల 22 లక్షలు
- రూ.26 కోట్లు ఖర్చు దోచేసారంటూ జగన్ ముఠా విష ప్రచారం
- శానిటేషన్‌లో రూ.51 కోట్లు దుబారా చేశారంటున్న జగన్ ముఠా
- అసలు మొత్తంగా ఖర్చు చేసింది రూ.18 కోట్లు
- వినూత్నంగా డ్రోన్లను వినియోగించి లక్ష 23 వేల ఆహార ప్యాకెట్లను పంపిణీ చేయించింది చంద్రబాబు సర్కార్.
- అర్బన్ కంపెనీ లాంటి సంస్థలతో ఒప్పందం చేసుకుని నీట మునిగి పాడైన వివిధ గృహోపకరణాలు, 10 వేలకు పైగా గ్యాస్ స్టవ్ లను ఉచితంగా బాగు చేయించిన ఘనత చంద్రబాబుదే..
- 25 కిలోల బియ్యంతో పాటు 6 రకాల నిత్యావసరాలను బాధిత కుటుంబాలకు గడప గడపకు పంపిణీ
- జగన్ రెడ్డి వలే ఎగ్ ఫవ్ లకు రూ. 3.5 కోట్లు
- సర్వే రాళ్లపై బొమ్మలు వేయడానికి రూ. 700 కోట్లు
- రంగులకు 3 వేల కోట్లు, సొంత ప్రతికకు అడ్వటైజ్ మెంట్లు అని రూ. 500 కోట్లు
- ఇలా మొత్తంగా రూ.5 వేల కోట్లు విలాసాలకు, ప్రచార పిచ్చికి దుబారా చేసే నైజం ఎన్డీయే ప్రభుత్వానిది కాదు
- నేటివరకు సొంత నిధులతో ఒక్క వాటర్ బాటిల్ కూడా వరద బాధితులకు అందించని జగన్ రెడ్డి..
- సెప్టెంబర్ 4వ తేదీన కేవలం కోటి రూపాయలు వరద సాయాన్న ప్రకటించారు
- నేటి వరకు ఒక్క పైసా కూడా ఇవ్వని చరిత్ర నీదికాదా జగన్ రెడ్డి?
- తాడేపల్లి ప్యాలస్‌లో వరద సాయం పేరుతో వసూళ్లకు తెగబడి నీ ఖాజానా నింపుకొంటున్న విషయం వాస్తవం కాదా?
- నిప్పులు చెరిగిన టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్

మంగళగిరి, మహానాడు: వరద సాయంపై జగన్ ముఠా.. తన రోత ప్రతికను అడ్డుపెట్టుకుని అబద్ధపు ప్రచారాలు చేస్తుందంటూ తెలుగుదేశం పార్టీ(టీడీపీ) జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే... విజయవాడలో కృష్ణానది వచ్చిన వరదలు, కుండపోతగా కురిసిన వర్షాల వల్ల దాదాపు 12 లక్షల క్యూసెక్కుల వరదనీరు కృష్ణానది రావడం భయాందోళనలు కలిగించింది. ఆ సమయంలో వారి కష్టాన్ని చూసి చలించిపోయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారిని ఆదుకోవడం కోసం కలెక్టరేట్ లోనే ఉండి 24 గంటలు అధికారులతో మాట్లాడతూ వారిని అప్రమత్తం చేసి, తగిన సూచనలు చేస్తూ ఆదేశాలిచ్చారు.

వయస్సును కూడా లెక్కచేయకుండా.. సెక్యూరిటీ సిబ్బంది వారిస్తున్నా.. పట్టించుకోకుండా మోకాలు లోతు నీళ్లలో పర్యటించడమే కాకుండా జేసీబీలు ఎక్కి, ట్రాక్టర్లు, పడవలు ఎక్కి, అర్ధరాత్రి అని కూడా చూడకుండా ఆయన వరద నీళ్లలో ఏకరకంగా తిరిగారో ప్రపంచం మొత్తం చూసింది. 'యస్ దటీజ్ చంద్రబాబు నాయుడు'. ప్రజలు కష్టాల్లో ఉంటే ఆయనకు కంటి మీద నిద్ర ఉండదు..ఇంటికి వెళ్లడానికి కూడా ఇష్టపడరు. ఆ కష్టాలు తీరే వరకు వారి దగ్గరే ఉంటారు అనేది రుజువైంది. చంద్రబాబు నాయుడు వ్యవహరించిన తీరును చూసి ప్రజలే ముఖ్యమంత్రి మన కోసం రేయనక పగలన కష్టపడుతున్నారని ఇంటింటికి వెళ్ళి వాళ్లకు సాయం అందించి వారికి ధైర్యం చెప్పారన్నారు. ఆ రోజున కష్టాల్లో ఉన్న లక్షల మందికి అన్ని రకాలుగా అంటే భోజనం, మంచినీళ్లు, పాలు, ఫ్రూట్స్, బియ్యం, నిత్యావసర సరుకులు లాంటి సదుపాయాలు చేసి ఆదుకుంది. కాని గత ఐదేళ్లలో ఏ ప్రజలు కష్టాల్లో ఉంటే తాడేపల్లి కొంప దాటి ఎన్నడూ బయటకు రాని ఆనాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి.. చొక్కా కూడా నలగకుండా , ప్యాంటుకు రవ్వంత బురద అంటకుండా గాల్లో చెక్కర్లు కొట్టిన ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రికి చెందిన రోత పత్రిక లో రాసిన రాతలు, ఎంత నిసిగ్గుగా పచ్చి అబద్దాలు రాయడం ఎంత దారుణం!




నష్టపోయిన కుటుంబాలకు జిల్లా యంత్రాంగం ద్వారా ఖర్చు చేసిన మొత్తం వరద సాయం విలువ రూ. 139.75 కోట్లు. దీనికి సివిల్ సప్లయిస్ వారు ఆదనంగా 63.60 కోట్ల విలువైన బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మొత్తంగా కలిపి రాష్ట్ర ప్రభుత్వం 203. 3 కోట్లు.. (139.7 ం 63.6 కోట్లు) వరదసాయంగా ఖర్చు చేశారు. భోజనాలకు 368 కోట్ల ఖర్చు.. అదే విధంగా మంచి నీళ్ల బాటిళ్ల కు రూ.26 కోట్లు, అగ్గిపెట్టెలు, కొవ్వొత్తులకు రూ.23 కోట్లు అంటూ ఇష్టానుసారం తప్పుడు లెక్కలు కూడా రాయడం ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేయడం చేస్తున్నారు. వారి సొంతంగా వారు ఒక్క వాటర్ బాటిల్ కూడా ఇవ్వలేదు.. జగన్ రెడ్డి వచ్చారు... అరగంట సేపు మీడియా ముందు షో చేశాడు వెళ్ళిపోయారు.. కనీసం వాటర్ ప్యాకెట్ అయిన జగన్ రెడ్డి తన చేతుల మీదుగా ఆ రోజు కష్టాల్లో ఉన్న ప్రజలకు అందించాడా అని ప్రశ్నిస్తున్నా..

వైసీపీ నాయకులు ఎవరైనా ఇదిగో మేం ప్రతిపక్షంలో ఉన్నా సరే ప్రభుత్వానికి సహకారంగా ప్రజలకు మావంతు సాయం మేమేం చేస్తాం అని ఏ వైసీపీ నాయకుడైనా ఇంటింటికి వెళ్లాడా.. గతంలో చంద్రబాబు నాయుడు అధికారం లేకపోయినా ప్రతిపక్షంలో ఉన్నా ఆ రోజున చార్ థామ్ యాత్రలో చిక్కుకు పోయిన వారిని క్షేమంగా ఇంటికి తీసుకు వచ్చినటువంటి వ్యక్తి.. అంతేకాకుండా రాష్ట్రంలో ఎటువంటి విపత్తు సంభవించినా చంద్రబాబు ముందుండి అంటే .. గోదావరి వరదలొచ్చినప్పుడు జగన్ రెడ్డి ఏమైనా వరదల్లో తిరిగాడా ... కానీ, ఆ రోజు స్వయంగా చంద్రబాబు నాయుడు వెళ్లారు. ఆయనతో పాటు బోట్లలో సీనియర్ నాయకులు వెళుతుంటే ఒక పడవ అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఆయనా సరే వారందరిని సురక్షితంగా బయటకు తీసుకు వచ్చి ప్రజల దగ్గరకు మనం ఎట్టి పరిస్థితుల్లోనైనా వెళ్లాలని చెప్పి ప్రాణాలకు తెగించి పని చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు.

అన్నమయ్య ప్రాజెక్టు కట్టు తెగిపోయినప్పుడు ఎక్కడున్నాడండీ జగన్ రెడ్డి.. అందరి కంటే ముందుగా వెళ్లింది చంద్రబాబు నాయుడు. సహాయాన్ని అందించింది ఎన్టీఆర్ ట్రస్టు... అలా అన్ని రకాలుగా సాయాన్ని అందించుకుంటూ వస్తే.. ఈ రోజున ప్రతిపక్షంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. ప్రతిపక్ష హోదా కోసం కోర్టు మెట్లు ఎక్కిన ఈ పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి ఏం చేశారు.. ఏరకంగా ప్రజలకు సాయాన్ని అందించారు. చేసేది చేయకపోగా చేసిన వాళ్లపై విషపు రాతలా.. అందుకే వాస్తవాలు ప్రజలకు తెలియజేయడానికి మీడియా ముందుకు వచ్చాం. ప్రజలకు ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టింది.. ఎంత సాయం చేసింది.. అనేది పూర్తిగా అంకెలతో సహా మీకు అందిస్తాం..

జగన్ ముఠా మీడియా ముందుకు వచ్చి ఏం మాట్లాడుతున్నారు.. భోజనాలకు రూ.368 కోట్ల ఖర్చంటా.. అని రోత రాతలు రాశారు. అసలు మొత్తం వరద సాయానికి సంబంధించి సివిల్ సప్లయిస్ ద్వారా అందించిన సరుకులు కాకుండా మిగతా ఖర్చు అంతా కలిపి రూ.139 కోట్ల 75 లక్షలు. కాని వీళ్లు రాసింది రూ. 534 కోట్లు బొక్కేశారంటూ విష ప్రచారం చేస్తున్నారు.. అసలు వాస్తవాలోకి వెళితే ఫుడ్ ప్యాకెట్ల కోసం ఖర్చు పెట్టింది రూ.57 కోట్ల 45 లక్షలు. మొత్తంగా కోటి 14 లక్షల 90 వేల 410 ప్యాకెట్లకు ఖర్చు చేసింది. ఒక్కొక్క ప్యాకెటుకు రూ.50 లు చెల్లించింది ప్రభుత్వం. ఈ తప్పుడు పత్రికలో రాసింది రూ. 368 కోట్లు అని రాశారు. మంచినీళ్ల బాటిళ్ల కోసం 500ఎంఎల్ బాటిల్స్ 80 లక్షల బాటిల్స్ సరఫరా చేశాం.. ఒక్కొక్క బాటిల్ రూ.7 చొప్పున.. మొత్తానికి 5 కోట్ల 60 లక్షలు వ్యయం చేశాం.

లీటర్ వాటర్ బాటిల్స్ కు 43 లక్షల 25 వేల 796 ఖర్చు చేయగా .. ఒక్కొక్క వాటర్ బాటిల్ ఖర్చు రూ. 13లు చొప్పున రూ. 5 కోట్ల 62 లక్షలు ఖర్చు జరిగింది. 500ఎంఎల్ కాని, లీటర్ వాటర్ బాటిల్ కి ఖర్చు పెట్టింది రూ.11 కోట్ల 22 లక్షలు. దానికి వాటర్ బాటిల్ పేరుతో రూ.26 కోట్లు మింగేశారంటూ రాశారు. అలాగే శానిటేషన్ కు రూ.51 కోట్లు దోచేశారని అంటూన్నావ్.. అసలు ఖర్చు చేసింది రూ. 18 కోట్ల 34 లక్షలు.. అదే విధంగా అగ్గిపెట్టెలకు, కొవ్వొత్తులకు నయా పైసా ఖర్చు చేయకపోతే రూ. 23 కోట్లు అవినీతి చేశారని దుష్ప్రచారం చేస్తున్నారు.

దేశ చరిత్రలో డ్రోన్ల సాయంతో వరద సాయం అందించడం చూశామా ఎక్కడైనా..? సీఎం మొట్టమొదటిసారి డ్రోన్లు ఉపయోగించి వరద సాయన్ని అందించారు. చాలా మంది అశ్చర్యానికి గురయ్యారు. డ్రోన్ల ద్వారా 1,23,751 ప్యాకెట్లు (బీస్కెట్లు, వాటర్, మిల్క్) పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇళ్లలో సామన్లు నష్టపోయిన ప్రజలకు అర్బన్ కంపెనీలతో జత కట్టి ఉచిత సర్వీసు అందించారు. నువ్వు గతంలో చేసిన సహాయం ఏంటో తెలుసా.. మీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా నీటమునిగిన ఇళ్లకు సుమారుగా రూ.2000 నుంచి రూ.4000 వరకు అందజేశావ్.. అదే చంద్రబాబు ప్రభుత్వం నీట మునిగిన ఇళ్లకు రూ.25000లు.. అంటే నువ్వు ఇచ్చిన దాని కంటే ఐదు, ఆరు రేట్లు అదనంగా ఇచ్చాం. నిత్యావసర సరుకులు సంబంధించి 25 కేజీల బియ్యం, లీటర్ పామాయిల్, కేజీ కందిపప్పు ఇలా ఆరు రకాల నిత్యావసర సరుకులు సరఫరా చేశాం.

మీలా నాలుగు బంగాళ దుంపలు, నాలుగు టామోటాలు ఇవ్వలేదు. ఎంఎస్ఎంఈలకు రూ.50,000 నుంచి రూ.1,00,000 ఇచ్చాం.. నువ్వు పైసా కూడా ఇవ్వలేదు. చేనేతలకు నువ్వు ఇచ్చింది రూ.10,000, మేం ఇచ్చింది రూ.25000. తోపుడు బండ్లు నువ్వు ఎటువంటి పరిహారం ఇవ్వలేదు.. మేం కొత్త వాటిని ఇచ్చాం. దెబ్బతిన్న ప్రతి ద్విచక్ర వాహనానికి కూడా రూ.3000లు ఇచ్చాం. ఆటోలకు రూ.10,000 ఇచ్చాం.. నువ్వు ఒక పైసా ఇచ్చావా..? ఈ విధంగా చూస్తే నువ్వు చేసిన దానికి చంద్రబాబు 10 రేట్లు ఎక్కువ చేస్తున్నారు. ఇవన్నీ అందుకుంటున్న ప్రజలందరూ కూడా ఇది కదా మంచి ప్రభుత్వం అంటే.. అని అనుకుంటున్నారు. ప్రజలు ఇంటికి పిలిచి మరి ధన్యవాదాలు తెలుపుతున్నారు.

అసలు మీరు దోచుకున్నది చూస్తుంటే ఎగ్ ఫవ్ లకు 3.5 కోట్లు, సచివాలయాలకు, బిల్డింగ్ లకు రంగులు అంటూ రూ.3 వేల కోట్లు, సర్వే రాళ్లపై జగన్ రెడ్డి బొమ్మల వేయడానికి రూ.700 కోట్లు, రుషికొండపై ప్యాలెస్ లో టబ్బులకు, కమోండ్లకు చేసిన ఖర్చు రూ.600 కోట్లు, నీ రోత పత్రికలో అడ్వర్టైజ్ మెంట్లు అని రూ. 500 కోట్లు, ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు పాస్ పుస్తకాలపై మీ బొమ్మ వేసుకోవడానికి రూ.13 కోట్లు, తాడేపల్లి లో నీ లగ్జరీకోసం రూ.15 కోట్లు, ఎగ్ ఫవ్ లకు రూ.3 కోట్ల 60 లక్షలు, మద్యం షాపులో ఎలుకలు పట్టడానికైన ఖర్చు కోటిన్నర, జగన్ రెడ్డి పర్సనల్ టూర్స్, విలాసాల కోసం అయిన ఖర్చు రూ.4 వేల 878 కోట్లు జగన్ రెడ్డి ఖర్చు పెట్టావ్ ..ఈ రోజు మాపై నిందలు వేస్తావా? మేం నిజాయితీగా పారదర్శకంగా ఇలాంటి కార్యక్రమాలు చేస్తే తప్పుడు రాతలు రాస్తూ ప్రజలను మభ్య పెట్టి మోసం చేసే ప్రయత్నం చేస్తావా.. ఎప్పుడైనా ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వెళ్లావా నువ్వు.. నీ చేతితో ఏమైనా పరిహారం అందించావా?

జగన్ రెడ్డి కోటి సాయం ప్రకటించి.. అది భారీగా ప్రకటించానని అదీ ఆయన పార్టీ ముఖ్యనేతలతో చర్చించి ఇస్తానన్నాడు... జగన్ రెడ్డిసాయం ప్రకటించింది సెప్టెంబర్ 4 న.. ప్రకటించిన కోటి రూపాయలలో కనీసం వెయ్యి రూపాయలన్నా ఇచ్చారా.. వేల కోట్లు దిగమింగి ఊరుకోప్యాలెస్ కట్టుకున్న నువ్వు కోటి రూపాయలు వ్యక్తిగతంగా కాకుండా పార్టీ తరుపున ఇస్తానన్నావ్.. మళ్లీ తాడేపల్లిలో చెక్కులు తీసుకున్నావ్ ... వచ్చిన డబ్బంతా ఏమి చేస్తున్నావ్... వరద సాయం పేరుతో కూడా వసూళ్లు చేస్తున్నావ్ కదా.. ఇదిగో ఈ జిల్లా నాయకుడు ఇంత డబ్బు ఇచ్చాడు.. ఆదిగో ఆ జిల్లా నాయకుడు అంత డబ్బు ఇచ్చాడు.. అని చెప్తున్నావ్ కదా.. ఏమి చేశావ్ అ డబ్బంతా.. చిన్న పిల్లల కిడ్డీ బ్యాంకు కూడా వదలట్లేదు కదా జగన్ రెడ్డి నువ్వు.. చంద్రబాబు చెంతకు వచ్చిన ప్రతి రూపాయి ప్రతి రోజు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాం కదా.. ఇన్ని కోట్ల రూపాయలు బాధితుల అకౌంట్ లోకి వేస్తున్నాం.. ఇంత ఖర్చు చేశాం.. ప్రతి రోజు పారదర్శకంగా మొత్తం ప్రజల ముందు పెడుతున్నాం.. నువ్వు ఏమి చేస్తున్నావ్ జగన్ రెడ్డి.. తమరు ప్రకటించిన కోటి రూపాయలకే దిక్కు లేదు.. మళ్లీ కలెక్షన్ కింగ్ లాగా కలెక్షన్ మొదలు పెట్టావ్.. దీని బట్టి నువ్వు వరద సాయం పేరుతో ఇంకా మింగుతున్నావ్ అని అర్థమవుతుంది. ఖర్చు చేయాల్సింది కనీసం ఒక్క రూపాయి నీ జేబు నుంచి ఖర్చు చేయకుండా. విజయవాడ వచ్చిన రోజు నీళ్లలో కాలు పెట్టావా..?

అరగంట సేపు మీడియా ముందు హడావుడి చేసి వెళ్లిపోయావ్.. ప్యాంట్ బురద అంటాకుడదు అనే కదా.. మీకు రెడ్ కార్పెట్లు కావాలి కదా.. మీరు కష్టాల్లో ఉన్న ప్రజలను అదుకోడానికి ఏర్పాట్లు ఘనంగా చేయాలి కదా.. మీకు రెడ్ కార్పెట్లు వేయటం మా వల్ల కాదు.. చూశాం గతంలో.. పంట నష్టాన్ని పరిశీలించేందుకు రైతన్న వద్దకు వెళ్లేందుకు పొలం గట్టు వరకు రెడ్ కార్పెటు.. పొలం గటు వద్ద పెద్ద టెంట్.. ఆయనకు ఎండ తగలకూడదు మరి.. సుకుమారుడు.. అందులోనే బ్యారీకేడు.. బురద అంటకుడదు.. రైతన్న ఆ బురదలోనే కష్టాపడి పండించాలి కదా.. రైతన్న చేయి పట్టుకోరు.. భూజం మీద చేయి వేయరు.. అయ్యా మాకు సాయం చేయండి అని రైతన్న దూరం నుంచే అడగలంటా.. ఈయనేమో టెంట్ కింద నిలబడి వెకిలి నవ్వు నవ్వుతాడు అంటా.. కష్టాల్లో ఉన్నవారికి చూసిన కూడా వెకిలి నవ్వు నవ్వటమే కదా పని.. ఏ రోజు అయిన ఆ బాధను అర్థం చేసుకున్నావా...? సీఎంగా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే రెండు వారాల తరువాత బ్యారికేడ్ ఏర్పాటు చేయించుకుని ప్రజల వద్ద వెళ్లే నువ్వా మాట్లాడేది.

అసలు బ్యారీకేడ్ లకు, పరాదలకు ఎన్ని కోట్లు వృథా చేశావో..? ఈ రోజు సీఎంగా ఉన్న చంద్రబాబు రాత్రి పగలూ తేడా లేకుండా బురద నీటిలో ప్రజలకు భరోసా కల్పించారు.. ఆయన కూడా ఇంట్లో కూర్చోని అధికారులతో పనులు చేయించొచ్చుగా.. అలా కాదని నా ప్రజలు కష్టాల్లో ఉన్నారు.. నేను వెళ్లాల్సిందే.. అంటే సెక్యూరిటీ సిబ్బంది వద్దంటున్న కూడా రోజుకి 10-12 గంటలు ఆయన జేసీబీ ఎక్కి.. నీళ్లలో తిరిగిన వ్యక్తి సీఎం చంద్రబాబు.. అటువంటి వ్యక్తి మీద నింద ఆరోపరణలా..? ఆయన మీద మీరు తప్పుడు రాతలు రాసేది..? సహాయంలో కూడా చంద్రబాబు వినూత్నంగా ఆలోచన చేశారు. బ్యారీకేడ్లు, పరాదాలు కట్టుకుని తిరిగితే ప్రజల మనోభావాలు ఏమి అర్థమవుతాయి మీకు.. ప్రతి దానికి కూడా లెక్క రాసుకుంటూ వచ్చి నిత్యావసర సరుకులు కాకుండా 139.75 కోట్లు ఖర్చు పెడితే.. దానికి తప్పుడు రాతలా..? రేషన్ సరుకులు కోసం రూ.63 కోట్లు ఖర్చు చేశాం. అన్ని కలిపిన కూడా రూ.203.3 కోట్లు అయితే.. రూ.536 కోట్లు మింగేశారు.. అంటూ రాతలు రాసుకోవడమా..? మనం కొంత చేసి అడిగితే న్యాయం.. వాటర్ ప్యాకెట్ కూడా ఇవ్వలేని మీరా అడిగేది..? అసలు అడిగే హక్కు ఎక్కడిది..? దేనికి ఊరికి ఒక ప్యాలెస్ కట్టుకుని, స్పెషల్ ఫ్లైట్లో తిరగడం.. మీరు విలాసాల కోసం పేదవాడు కష్టాల్లో ఉంటే ఒక రూపాయి ఖర్చు పెట్టాలేరా..? పార్టీ తరపున ఏ రోజున కూడా రూపాయి ఖర్చు చేయని మీరు ఎందుకు ఫోటోలు వేసుకోవడం..? ఎన్టీఆర్ పేరుతో ఆయన బిడ్డలు సేవ కార్యక్రమాలు చేస్తున్నారు.

నువ్వు నీ తండ్రి పేరు మీద ఒక్క రూపాయి అయిన ఖర్చు చేసి ఎలాంటి సేవ కార్యక్రమాలు చేసిన దాఖలాలు ఉన్నాయా..? దానికి మనస్సు రాదు.. చేతిలో తప్పుడు మీడియా ఉండి కాబట్టి, ఏది పడితే అది తప్పుడు రాతలు రాసేయడం.. అందుకే వస్తవాలు ప్రజల ముందు ఉంచుతున్నాం. చంద్రబాబు పారదర్శకంగా నిజాయితీతో, నిబద్ధతతో కష్టాల్లో ఉన్న ప్రజలను అదుకోవాలనే ఒక సంకల్పంతో పగలు, రాత్రి కష్టపడి అదుకున్నారు. వరదలు వచ్చిన ప్రాంతాల్లో రికార్డు సమయంలో మంత్రి నారాయణ, ఇతర మంత్రులందరూ కూడా ప్రతి డివిజన్ లో శానిటేషన్ కానీ, డ్రైన్లు శుభ్రం చేయడం కానీ, రోడ్డు శుభ్రం చేయడం కానీ, నీళ్లు తొడివేయడం కానీ అందరూ కలిసికట్టుగా పని చేశారు. బురద నీళ్లల్లో ఇంటిఇంటికి తిరిగాం.

శానిటేషన్ కోసం రూ.51 కోట్లు అని రాసుకున్నారు. కానీ, అయింది మాత్రం 18.34 కోట్లు.. 18 కోట్ల విలువ కనిపిస్తుంది.. రండి, సింగ్ నగర్.. ఛాలెంజ్ చేస్తున్న రండీ వెళ్దాం.. ఈ రోజు అక్కడి పరిస్థితులు పరిశీలిద్దాం.. బయట నుంచి ఎవరైనా వచ్చి పరిశీలిస్తే నిజంగా ఈ ప్రాంతంలో వరద వచ్చిందా.. అనే రీతిలో పని చేశారు. కళ్ల ముందు బాగు కనిపిస్తుంటే.. పిచ్చ వాగుడు.. పిచ్చ రాతలు.. జగన్ రెడ్డి ముఠా చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మకండి.. సీఎం చంద్రబాబు మీద నమ్మకంతోనే స్వచ్ఛంద సంస్థలు విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి. ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా సీఎం సహాయ నిధికి చిన్నారుల నుంచి పెద్ద వయస్సు వారి వరకు ముందుకు రూ.500-600 కోట్లు విరాళాలు వచ్చాయి.

జగన్ రెడ్డిలా రూ.5000 కోట్లతో జల్సాలకు, విలాసాలకు, తన ప్యాలెస్ లకు ప్రభుత్వం సొమ్మును చంద్రబాబు ఏనాడూ ఖర్చు చేయలేదు.. అ రకంగా వేల కోట్ల రూపాయాలు తన బొమ్మల పిచ్చికి, రంగుల పిచ్చికి, తన విలాసాలకు ఖర్చు చేసిన వ్యక్తి ఈ రోజు ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఉందా.. లేదా.. అనేది ఒకసారి అలోచన చేసుకోవాలి.. అర్హత లేదు కాబట్టే 151 నుంచి 11కి తీసుకువచ్చారు.

ఇకనైనా బుద్ధి తెచ్చుకుని ప్రజలకు ఏ విధంగా సేవ చేయాలనే దానిపై దృష్టి పెట్టండి.. అలాగే వరద బాధితుల కోసం ప్రకటించిన కోటి రూపాయాలను అందజేసేలా చూడాలి.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 09, అక్టోబర్ 2024 ‖





## ‘విశ్వం’ యాక్షన్, కామెడీ, ఫన్.. ఎక్స్‌ట్రార్డినరీగా వచ్చింది- హీరో గోపీచంద్

మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల ఫస్ట్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ ‘విశ్వం’. కావ్యా థాపర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.

దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. దసరా కానుకగా అక్టోబర్ 11న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ ని నిర్వహించారు. హీరో గోపీచంద్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమాకి టెక్నీషియన్స్ అందరూ చాలా కష్టపడ్డారు. చాలా రిస్కీ ప్లేసెస్‌లో ఈ సినిమాని షూట్ చేశాం. అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు. సినిమా ఇంత అద్భుతంగా వచ్చిందంటే వాళ్ళ హార్డ్ వర్క్‌కే కారణం. మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ సౌండింగ్ చాలా కొత్తగా ఉంది. ఎక్స్ ట్రార్డినరీ సాంగ్స్ ఇచ్చాడు. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా ఇరగదీసాడు. తను చాలా పెద్ద మ్యూజిక్ డైరెక్టర్ అవుతాడు. గుహన్ గారితో ఎప్పటినుంచో వర్క్ చేయాలని అనుకున్నాం. ఈ సినిమాతో కుదిరింది. లొకేషన్స్, యాక్టర్స్ ని చాలా అందంగా చూపిస్తారు. ఎక్స్ ట్రార్డినరీ అవుట్ పుట్ ఇచ్చారు.

ప్రొడ్యూసర్స్ ఇద్దరికీ థాంక్స్ చెప్తున్నాను. డైరెక్టర్ శ్రీనుతో ఎప్పటినుంచో వర్క్ చేయాలని అనుకుంటున్నాను. టూ ఇయర్స్ బ్యాక్ ఒక ఫంక్షన్ లో కలిసాం. అప్పటినుంచి జర్నీ స్టార్ట్ అయింది. ఆయన స్క్రిప్ట్ చెప్తున్నప్పుడు నవ్వుతూనే ఉన్నాను. తన సినిమాలో ఎంత ఎంటర్‌టైన్మెంట్ ఆశిస్తారో అంత ఎంటర్‌టైన్మెంట్ ఇవ్వడానికి ఆయన స్క్రిప్ట్ మీద దాదాపు 7 నెలలు పని చేశారు. ఆయన సీన్ చెప్పినప్పుడే చాలా అద్భుతంగా పెర్ఫాం చేస్తారు. అక్టోబర్ 11న దసరాకి సినిమా రిలీజ్ అవుతుంది. థియేటర్లో కూర్చున్న ప్రతి ఒక్కరూ నవ్వు ఆగదు. యాక్షన్, కామెడీ, ఫన్ ఎక్స్ ట్రార్డినరీగా వచ్చింది. ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు. ఒక మాట చెప్పగలను. శ్రీనువైట్ల ఈజ్ బ్యాక్ విత్ బ్యాంగ్. థాంక్ యూ సో మచ్’ అన్నారు.

## “ఆదిపర్వం” ఫస్ట్‌లుక్ రిలీజ్.. 31న థియేట్రికల్ రిలీజ్

రావుల వెంకటేశ్వర్ రావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్ పతాకంపై ఏఐ ఎంటర్ టైన్ మెంట్స్ కలయికలో నిర్మించిన చిత్రం “ఆదిపర్వం”. ఈ సినిమాలో మంచు లక్ష్మి ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. మరో కీలక పాత్రను ఆదిత్యం ఓం పోషిస్తున్నారు. ఎర్రగుడి నేపథ్యంలో అమ్మవారి చుట్టూ అల్లుకున్న పీరియాడిక్ ప్రేమకథతో గ్రాఫిక్స్ ప్రధానంగా “ఆదిపర్వం” చిత్రాన్ని రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ మేగోటి. “ఆదిపర్వం” సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. టాలెంటెడ్ యాక్ట్రెస్ మంచు లక్ష్మి పుట్టినరోజు సందర్భంగా “ఆదిపర్వం” చిత్రంలో ఆమె క్యారెక్టర్ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు.

క్యారెక్టర్ ఫస్ట్ లుక్ ఆసక్తికరంగా ఉండి ఆకట్టుకుంటోంది. ఇప్పటిదాకా మంచు లక్ష్మి చేయని, ఓ సరికొత్త పాత్రలో ఆమె ప్రేక్షకులను అలరించబోతున్నారు. దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ – ముందుగా మంచు లక్ష్మికి పుట్టినరోజు శుభాకాంక్షలు. అన్వికా ఆర్ట్స్, ఏఐ ఎంటర్ టైన్ మెంట్స్ సహకారంతో నేను అనుకున్న స్థాయిలో ఒక గొప్ప చిత్రంగా “ఆదిపర్వం” ను మలిచానన్న సంతృప్తి మిగులుతోంది. మంచు లక్ష్మి, ఆదిత్యం ఓం, శివ కంఠమనినేని, ఎస్తేర్ పాత్రలకు జనం నీరాజనం పలుకుతారు. వాళ్ల పర్ ఫార్మెన్స్ మెమొరబుల్ గా ఉంటాయి. 1974-90 మధ్య కాలంలో జరిగిన యదార్థ ఘటనల సమాహారంగా ఈ సినిమాను రూపొందించాను. అమ్మోరు, అరుంధతి చిత్రాల తరహాలో దుష్టశక్తికి, దైవశక్తికి మధ్య జరిగే యుద్ధమే ఈ సినిమా.






## పుష్ప- 2 ది రూల్ ఫస్టాఫ్ లాక్..

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికులు ఎదురుచూస్తున్ చిత్రం పుష్ప-2 దిరూల్. పుష్ప దిరైజ్ సాధించిన బ్లాకబస్టర్ విజయమే అందుకు కారణం. ఆ చిత్రంలోని ప్రతి అంశం సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకుంది. ఇప్పుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న పుష్ప-2 గురించి ప్రతి అంశం సన్సేషనే.. ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్మాత్మకమైన పాన్ ఇండియా చిత్రంగా ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. డిసెంబరు 6న చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన ఓ కీలక అప్‌డేట్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రం ఫస్టహాఫ్ లాక్ చేశారు.. ఈ ఫస్టహాఫ్ అద్భుతంగా వుందని, ప్రేక్షకులు ఎంత ఊహించుకున్నా అంతకు తగ్గేదేలే లా వుందని అంటున్నారు చిత్ర యూనిట్ సభ్యులు. ప్రస్తుతం ఈ చిత్రం బ్యాలెన్స్ షూటింగ్‌ను జరుపుకుంటునే మరోవైపు నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోంది. ఇటీవల ఈ చిత్రం నుంచి వచ్చిన టీజర్, రెండు పాటలు ఎంతటి సంచలనం సృష్టించాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పాన్ ఇండియా స్థాయిలో డిసెంబరు 6న పుష్ప-2 క్రియేట్ చేయబోయే రికార్డుల గురించి అందరి రెడీ కావాల్సిందే. అంతేకాదు ఈ చిత్రం రిలీజ్ కు ముందే 1000 కోట్ల ప్రీరిలీజ్ బిజినెస్ పూర్తిచేసిందని అంటున్నాయి ట్రేడ్ వర్గాలు.

## “క” ‘మాస్ జాతర’ లిరికల్ సాంగ్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా “క”. ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో ”క” సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమాను త్వరలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకు రాబోతున్నారు. “క” సినిమా నుంచి ‘మాస్ జాతర’ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటను సామ్ సీఎస్ మంచి బీట్ తో కంపోజ్ చేశారు. సనాపాటి భరద్వాజ పాత్రుడు లిరిక్స్ అందించగా..దివాకర్, సామ్ సీఎస్, అభిషేక్ ఏఆర్ పాడారు. పొలాకి విజయ్ ది బెస్ట్ కొరియోగ్రఫీ చేశారు. హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫరర్ ఫిలింస్ పై రిలీజ్ చేయబోతున్నారు.



## ఓదెల 2- ఓదెల విలేజ్‌లో ఫైనల్ షెడ్యూల్ షూటింగ్

తమన్నా భాటియా, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్ కొలాబరేషన్ లో హైలీ యాంటిసిపేటెడ్ సీక్వెల్ ‘ఓదెల 2’ లో మునుపెన్నడూ చూడని పాత్రలో మెస్మరైజ్ చేయడానికి రెడీగా వున్నారు. 2021 బ్లాక్‌బస్టర్ హిట్ ‘ఒదెల రైల్వే స్టేషన్’కి సీక్వెల్ గా వస్తున్న ఈ మూవీని అశోక్ తేజ డైరెక్టర్ చేస్తున్నారు. ఇప్పటికే ఫస్ట్‌లుక్, పోస్టర్, బీహైండ్ ది స్క్రీన్ కంటెంట్‌తో సంచలనం సృష్టించింది. తన కెరీర్‌లో తొలిసారిగా తమన్నా ఈ సినిమాలో శివశక్తి (నాగ సాధు) పాత్రలో నటిస్తోంది. ఓదెల2 చివరి షెడ్యూల్ ఓదెల విలేజ్ లో జరుగుతోంది. మహాదేవుని ఆశీస్సులతో కాశీలో ప్రారంభమైన ఈ థ్రిల్లింగ్ సీక్వెల్ ఇప్పుడు ఓదెల మల్లన్న క్షేత్రంలో చిత్రీకరణ జరుగుతోంది. టీం ఐకానిక్ ఓదెల మల్లన్న ఆలయం, గ్రామంలోని అందమైన ప్రదేశాలలో కీలక సన్నివేశాలను షూట్ చేస్తోంది. తమన్నా,





మురళీ శర్మ, హెబ్బా పటేల్, యువ, ఇతర నటీనటులు చిత్రీకరణలో పాల్గొంటున్నారు. తమన్నా మొదటి సారి ఓదెల విలేజ్‌లో షూటింగ్ చేస్తున్నారు. ఈ చివరి షెడ్యూల్‌ను రూపొందించడానికి సహకరించిన ఓదెల గ్రామస్తులకు మేకర్స్ కృతజ్ఞతలు తెలిపారు.

## ‘లగ్గం’ చీరల పండుగ

లగ్గం చిత్ర యూనిట్ వినూత్నంగా ప్రమోషన్స్ లో దూసుకెళుతోంది... ఈ క్రమంలో లగ్గం చీరల పండుగ పేరుతో రీల్ పెట్టు – చీర పట్టు అనే కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు. ఆసక్తి కలిగిన యువకులు ఇన్‌స్టాగ్రామ్ లో లగ్గం సినిమాకు సంభందించి పాటలకు గానీ లేదా టీజర్ లో డైలాగ్స్ కు గాని తమ స్టైల్ లో రీల్ లేదా యూట్యూబ్ షాట్ చేసి 8885050729 నెంబర్‌కు పంపితే చీరను గిఫ్ట్‌గా పొందవచ్చు... అలాగే రీల్ ను తప్పకుండా వారి అకౌంట్ లో పోస్ట్ చేసి లగ్గం పేజీకి టాక్ చెయ్యాలి, బహుమతులు అందచేయడానికి లగ్గం యూనిట్ సిద్ధంగా ఉంది. ఇది తెలంగాణ నేపథ్యంలో జరిగే తెలుగు సినిమా. చిత్రంలో నటీనటులు పూర్తి తెలంగాణ యాస మాట్లాడకుండా వాడుక భాషలో మాట్లాడుతారు. ఈ చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుంది. ఇది లగ్గం నామ సంవత్సరం కాబోతుందని దర్శకుడు ధీమా వ్యక్తం చేశాడు. ఇటీవల విడుదలైన టీజర్ కు, పాటలకు ప్రేక్షకుల నుండి మంచి స్పందన లభించింది. పోస్ట్ ప్రొడక్షన్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న లగ్గం సినిమా అక్టోబర్ 25న వరల్డ్ వైడ్ ఏషియన్ సురేష్ ద్వారా గ్రాండుగా విడుదల కాబోతోంది.



## ‘యుఫోరియా’ గ్లింప్స్ విడుదల

వైవిధ్యమైన సినిమాలు, భారీ చిత్రాలను తెరకెక్కించటంలో సెన్సేషనల్ డైరెక్టర్ గుణశేఖర్‌కు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఆయన డైరెక్షన్‌లో ‘యుఫోరియా’ అనే యూత్‌ఫుల్ సోషల్ డ్రామాని గుణ హ్యాండ్‌మేడ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై నీలిమ గుణ నిర్మించారు. ఈ సినిమాకి విఘ్నేష్, లిఖిత, పృథ్వీ, శ్రీనిక ప్రధాన తారాగణం కాగా.. భూమిక ముఖ్య పాత్రను పోషించారు. ఈ చిత్రానికి సంబంధించిన గ్లింప్స్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు, కే ఎల్ దామోదర ప్రసాద్ రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో దిల్ రాజు మాట్లాడుతూ.. ‘గుణ శేఖర్ మొదటి చిత్రం లాఠీ. అది చాలా ఫ్రెష్‌గా ఉంటుంది. ఆయన ఎన్నో సక్సెస్‌లు చూశారు. ఫెయిల్యూర్స్ కూడా చూశారు. ఫెయిల్యూర్స్ తరువాత వచ్చే సక్సెస్, ఆ సక్సెస్ ఇచ్చే కిక్కు వేరేలా ఉంటుంది. యుఫోరియా గ్లింప్స్ అదిరిపోయింది. నేటి ట్రెండ్‌కు తగ్గట్టుగా ఉంది. నైట్ లైఫ్, డ్రగ్స్ ఇలా ఇప్పటి తరానికి తగ్గట్టుగా ఉంది. ఈ చిత్రంలో అందరూ కొత్త వాళ్లే నటిస్తున్నారు. ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144